https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ✍ ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 229 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 17

తెలంగాణ
Published from Telangana & Andhra Pradesh
ఆదివారం, ఏప్రిల్ 26, 2026

## మమత, మోడీ.. ఇద్దరూ ఇద్దరే

ఆమె బెంగాల్‌ను.. ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్



02

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు

ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**కోల్‌కతా, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై మిగతా 2లో..

## అమిత్ షాపై లీగల్ కేసు వేస్తాం

బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రకటన



**కోల్‌కతా, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారంలో రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై లీగల్ కేసు వేయనున్నట్టు పశ్చిమబెంగాల్ మమతా బెనర్జీ తెలిపారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికలు ముగిసిన తర్వాత టీఎంసీ కార్యకర్తలను 'తలకిందులుగా వేలాడదీస్తాం' అంటూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఒక హోం మంత్రి స్థాయికి తగవని, ఇలాంటి దురుసు మిగతా 2లో..

## గూండాలను జైలుకు పంపిస్తాం

ఎన్నికల రోడ్‌షోలో రాజ్‌నాథ్ సింగ్



**కోల్‌కతా, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** పశ్చిమబెంగాల్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కుతోంది. రాష్ట్రం నుంచి గూండాలను ఏరివేసేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కట్టుబడి ఉందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'గూండాలను జైలుకు లేకుంటే పైకి పంపిస్తాం'అని హెచ్చరించారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో పశ్చిమబెంగాల్ ప్రజలకు ఎన్డీయే ఇచ్చిన హామీలను ప్రస్తావించారు. రైతుల, యువజన సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా మిగతా 2లో..



# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం

- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాణ కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కేసీఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టీఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత



**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల మిగతా 2లో..

## తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ మిగతా 2లో..

## సీఎం రేవంత్‌తో పోలీస్ అధికారుల భేటీ

02





## మే9న ప్రధాని మోడీ పర్యటన

రాష్ట్రంలో పలు ప్రాజక్టులకు ప్రారంభోత్సవాలు

**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని మిగతా 2లో..

## ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం

జనగణన తెలంగాణ డైరెక్టర్

తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామన్న తెలంగాణ డైరెక్టర్

ఒక భవనంలో ఉండే ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడి

2027 ఫిబ్రవరి నుంచి రెండో దశ జనగణన..

**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతి హోళికెరె జనాభా లెక్కల సేకరణ వివరాలను శనివారం మీడియాకు వివరించారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామని ఆమె వెల్లడించారు. ప్రతి నిర్మాణాన్ని లెక్కలోకి మిగతా 2లో..




## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

గణపతి తదితరులు ఇంకా అజ్ఞతంలోనే ఉన్నారు

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా మిగతా 2లో..

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి

టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్

మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ మిగతా 2లో..



## తెలంగాణ రాజకీయ

# యవనికపై కొత్త పార్టీ

(మొదటిపేజీ తరువాయి)
చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ



సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది.

మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు.

తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

## సీఎం రేవంత్‌తో పోలీస్ అధికారుల భేటీ



**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో సీనియర్ పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్ లు కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీరికి డిజిలుగా ప్రమోషన్లు ఇచ్చింది. దీంతో వీరు సిఎం కలిసారు.

## మే9న ప్రధాని మోడీ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)
పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం. రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

## ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం




(మొదటిపేజీ తరువాయి)
తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె, అద్దె భవనం ఇలా అన్నింటి గణన జరుగుతుందని వెల్లడించారు. అలాగే ఒక భవనం లేదా కాంప్లెక్స్‌లో ఉండే ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు.

2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన మొదలయ్యేలోగా అన్నీ సిద్ధం చేస్తామని తెలిపారు. రెండో దశ జనగణనలో భాగంగా 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తామని తెలిపారు. మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కింగ్ చేస్తారని తెలిపారు.

ప్రతి ఇంటికి వెళ్లి జనగణనకు సంబంధించిన యాప్ ద్వారా 33 ప్రశ్నలను అడిగి వాటిని పూరిస్తారని చెప్పారు. జనగణనకు సంబంధించి ఒక ఇంటి నుంచి ఒక మొబైల్ నెంబర్ తీసుకుంటామని చెప్పారు. భాషను, ఇంటి పెద్దల వివరాలు సరిగ్గా ఇవ్వాలని సూచించారు. మొబైల్ నెంబర్, భాష, ఇంటి పెద్ద పేర్లను ఒకసారి నమోదు చేస్తే, వాటిని మార్చడానికి వీలుండదని తెలిపారు.

## తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

(మొదటిపేజీ తరువాయి)
పైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి కోటకు పంపారు. హైదరాబాద్‌కు



చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్-1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్ ఫైబర్ బాడీ రాకెట్. కార్బన్ ఫైబర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్-1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

(మొదటిపేజీ తరువాయి)
హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐఃాజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన




కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ భారీ లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

**ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**27న రెవెన్యూ,హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు**

**ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు**

**హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజా ప్రతిభ):** బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా



అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

(మొదటిపేజీ తరువాయి)
తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన

పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

## అమిత్ షాపై లీగల్ కేసు వేస్తాం

(మొదటిపేజీ తరువాయి)
పొగడలతో బెంగాల్ ఓటర్ల మనసులు గెలుచుకోలేరని అన్నారు. ఎన్నికల తర్వాత జనాలను తలకిందులుగా వేలాడదీస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళ్లు బెంగాల్‌లో ఎప్పటికీ గెలవలేరు' అని మమత అన్నారు. ఆరంబాగ్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, 29న ఆరాంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే మే 5వ తర్వాత వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. 'దీదీ గూండాలను నేను హెచ్చరిస్తున్నాను. 29న ఇళ్ల నుంచి బయటకు రాకండి. 29న ఆరంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే తలకిందులుగా వేలాడదీసి దారిలో పెడతాం' అని అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## గూండాలను జైలుకు పంపిస్తాం



(మొదటిపేజీ తరువాయి)
దృష్టిసారిస్తామని అన్నారు. 'బెంగాల్‌లో గూండాలకు చోటులేదని ఇంతకుముందు కూడా చెప్పాను. గూండాగిరి చేస్తే జైళ్లకు పంపుతాం. లేకంటే అంతకంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. శాంతిభద్రతలను పటిష్టం చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధరలు, యువతకు ఉపాధి, మంచి రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి చేపడతాం' అని చెప్పారు. 'టీఎంసీ గూండాగిరి' పేరుతో బీజేపీ ఈసారి ఎన్నికల్లో విస్తృత ప్రచారం సాగిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ఏప్రిల్ 19న జరిగిన ఎన్నికల ర్యాలీలో టీఎంసీ గూండాలు, సిండికేట్లు, అవినీతి శక్తులకు ఇదే చివరి ఛాన్స్ అని హెచ్చరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల లోపు ఈశక్తులన్నీ లొంగిపోవాలని, లేదంటే మే 4వ తేదీ తర్వాత ఎవర్నీ విడిచిపెట్టే ప్రసక్తేలేదని అన్నారు. ఏప్రిల్ 29లోగా సమీపంలోని పోలీస్ స్టేషన్లలో లొంగిపోవాలని సూచించారు. బెంగాల్ అసెంబ్లీ రెండో విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే

**ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు**

**ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్**



**కోల్‌కతా, ఏప్రిల్25 (ప్రజా ప్రతిభ):** ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్దాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటున్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింపజేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్దాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి



(మొదటిపేజీ తరువాయి)
కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ఫ్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ప్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్షమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# మాజీ ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు

## సీఎం పై అనుచిత వ్యాఖ్యలు

## చేశారంటూ కాంగ్రెస్ నేతల ఆగ్రహం




**అశ్వాపురం, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య శనివారం అశ్వాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.సీఎంపై అసభ్య పదజాలంతో పోస్టులు చేసిన రేగా కాంతారావుపై తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీసులను కోరారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు.

# కోతుల కోసం బోనులు ఏర్పాటు చేసిన సర్పంచ్

## - పంచాయతీలో తీరనున్న కోతుల బెడద

## - ఎమ్మెల్యే జారే, బత్తుల అంజి సూచనలతో...

## - సర్పంచ్ కోర్సా చంద్రలేఖ





**ములకలపల్లి , ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

ములకలపల్లి మేజర్ పంచాయతీలో గత కొద్ది సంవత్సరాలుగా ప్రజలు కోతులతో పడుతున్న ఇబ్బంది గమనించి పంచాయతీ ఎన్నికల ముందు ఇచ్చినటు వంటి హామీ మేరకు భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి సూచనలతో పాలకవర్గ సహకారంతో శనివారం గ్రామంలో ఉన్న కోతులను పట్టడానికి ఏర్పాటుచేసిన బోనులను సర్పంచ్ కొర్సా చంద్రలేఖ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బోను తో పట్టిన కోతులను సురక్షితంగా అడవి ప్రాంతంలో వదిలివేయనున్నట్లు ఆమె తెలిపారు. మండలంలో మేజర్ పంచాయతీ ములకలపల్లి పంచాయతీ లో ఉన్నటువంటి సమస్యలను అవసరాలను దశలవారీగా పరిష్కరిస్తామని ప్రజల కోరుకున్న విధంగా త్వరలోనే కోతుల బెడద తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పువ్వాల లలితరావు, వార్డ్ నెంబర్లు ముదిగొండ శ్రీను, జంపాల రమణ, వీరునాయక్, ఊకే వెంకటమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు గాదె తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, పసుపులేటి గణపతి, పంచాయతీ వర్కర్స్, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

## అశ్వాపురంలో అవగాహన ర్యాలీ నిర్వహించిన వైద్యశాఖ సిబ్బంది

## మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం: వైద్యాధికారి డాక్టర్ అఖిల్




**అశ్వాపురం -ఏప్రిల్ 25:-(ప్రజా ప్రతిభ)**

మలేరియాను అంతం చేసే దిశగా ఇప్పుడు మనం కృషి చేయగలం.. ఆ పని నేటి నుంచే తప్పక చేద్దాం అనే నినాదంతో శనివారం అశ్వాపురంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్, జిల్లా మలేరియా నివారణ అధికారి ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని చేపట్టారు.? సమయానికి చికిత్స.. ప్రాణాపాయం తప్పించుకోవచ్చు ?ఈ సందర్భంగా డాక్టర్ అఖిల్ మాట్లాడుతూ.. దోమల ద్వారా వ్యాపించే మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. జ్వరం, వణుకు, చెమటలు పట్టడం, తలనొప్పి, అలసట వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. సమయానికి గుర్తిస్తే మలేరియాను పూర్తిగా నియంత్రించవచ్చు అని ఆయన భరోసానిచ్చారు. ?దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. రాత్రి వేళల్లో దోమతెరలను వాడటం, నీటి కుండలు, పాత్రలకు మూతలు పెట్టాలి. 2030 నాటికి మలేరియా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైద్యాధికారి పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పుష్పావతి, శ్యామలత, సద్గుణవాణి, ఏఎన్ఎంలు లక్ష్మి, కుమారి, శాంతమ్మ, ఎంఎల్హెచ్‌పి షారున్, హెల్త్ అసిస్టెంట్లు రాజేష్, కిరణ్ కుమార్, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీసీ కర్మాగారం వద్ద 24 గంటల నిరసన దీక్ష విజయవంతం

## - నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన కార్మిక నేతలు





**సారపాక, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

సారపాక ఐటీసీ కర్మాగారం అడ్మిన్ బ్లాక్ ఎదుట ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన 24 గంటల నిరసన దీక్ష శనివారం ఉదయం 8.30 గంటలకు విజయవంతంగా ముగిసింది. 14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, మెరుగైన వేతన ఒప్పందం సాధించాలనే లక్ష్యంతో ఈ దీక్షను నిర్వహించారు.గత 24 గంటలుగా అడ్మిన్ బ్లాక్ ఎదుట బైఠాయించిన కార్మికులకు, కార్మిక నాయకులు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గోనే రామారావు మాట్లాడుతూ, ఈ నిరసన దీక్షలో కార్మికుల త్యాగం, ఐక్యత స్పష్టంగా కనిపించిందన్నారు.ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యుడు యారం పిచ్చిరెడ్డి 24 గంటల పాటు ఆహారం, మంచినీరు తీసుకోకుండా కఠిన దీక్ష నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చూపిన నిబద్ధతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్మికుల చెమటతో లాభాలు ఆర్జిస్తున్న యాజమాన్యం, న్యాయమైన వేతన ఒప్పందం విషయంలో కాలయాపన చేయడం తగదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మెరుగైన వేతన పెంపును ప్రకటించని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. మాతో పాటు 24 గంటలు దీక్షలో పాల్గొని బలాన్ని చేకూర్చిన కార్మిక సోదరులందరికీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# మానవత్వం మంటగలిసింది

## స్మశానంలో పసి పిండం లభ్యం!

## మణుగూరు గుట్టమల్లారం వైకుంఠధామంలో హృదయవిదారక ఘటన

## తల్లి కర్కశత్వమా? లేక సామాజిక భయమా?

## స్థానికుల కంటతడి





**మణుగూరు, ఏప్రిల్ 25 ప్రజాప్రతిభ**

కన్నప్రేమ కరువైందో.. లేక కల్మషం పెరిగిందో తెలియదు కానీ, ముక్కుపచ్చలారని ఓ పసి ప్రాణం భూమి మీద పడకముందే అనాథగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని గుట్టమల్లారం స్మశాన వాటిక (వైకుంఠధామం)లో శనివారం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే..గుట్టమల్లారం స్మశాన వాటికలోని బాత్రూంలో సుమారు ఆరు నెలల వయస్సున్న పసి పిండం పడి ఉండటాన్ని అక్కడి కాటి కాపరి గమనించారు. అభం శుభం తెలియని ఆ పసికందును విగతజీవిగా చూడటంతో అక్కడి వారంతా కంటతడి పెట్టారు. క్షణికావేశంలో చేసిన తప్పో, లేక సామాజిక గౌరవానికి భయపడో ఆ తల్లి తన కడుపున పుట్టిన బిడ్డను ఇలా స్మశానంలో వదిలేసిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఎవరో కామాంధుడి చేతిలో మోసపోయి, ఆ పాపాన్ని కడిగేసుకునే క్రమంలోనే ఈ అమానవీయ చర్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక అధికారులుజ్పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆ పసి పిండాన్ని అక్కడ వదిలివెళ్ళింది ఎవరనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. పిల్లలను రోడ్లపై, స్మశానాల్లో లేదా ఇతర ప్రదేశాల్లో వదిలేయకుండా, బాల సంరక్షణ శాఖకు సమాచారం ఇవ్వాలి. అలా సమాచారం అందించినట్లయితే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఆ పిల్లల బాధ్యతను స్వీకరించి సురక్షితంగా సంరక్షణ కల్పిస్తారు అన్నారు. అవసరమైతే సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటారు అన్నారు. ఈ ఘటనతో మణుగూరు ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గిరిజన విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి సమ్మర్ క్యాంపులు ప్రారంభం

## గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

## 15 రోజుల పాటు సమ్మర్ శిక్షణ శిబిరాలు

## చదువుతో పాటు క్రీడలు, కళల్లోనూ రాణించాలని సూచన

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే కార్యక్రమాలు

**భద్రాచలం, ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ ):**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులు గిరిజన విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థుల సమ్మర్ శిక్షణ శిబిరాలను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కళల్లో కూడా రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని, ప్రతి విద్యార్థి తన భవిష్యత్తుకు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని కష్టపడి సాధించాలని పిలుపునిచ్చారు.ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, ఈ నెల 25 నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు 15 రోజులపాటు జరిగే ఈ క్యాంపుల్లో విద్యార్థులకు యోగా, డాన్స్, క్రీడలు, పెయింటింగ్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, వ్యాసరచన, ప్రసంగాలు, దేశభక్తి గీతాలు వంటి విభిన్న శిక్షణలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, స్టేజ్ ఫియర్ తగ్గుతుందని చెప్పారు.డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ మాట్లాడుతూ, ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని 50 పాఠశాలల నుండి 200 మంది విద్యార్థులను ఎంపిక చేసి, బాలికలు మరియు బాలురకు ప్రత్యేకంగా సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమేష్, జీసీడీఓ అలివేలు మంగతాయారు, క్యాంప్ ఇన్‌చార్జ్ సుభద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీ గ్రామాల్లో తాగునీటి సమస్యలపై కలెక్టర్ కఠిన ఆదేశాలు


## ఎండల నేపథ్యంలో ముందస్తు చర్యలకు ఆదేశాలు

## ఏజెన్సీ గ్రామాలపై ప్రత్యేక దృష్టి

## అధికారుల సమన్వయంతో నీటి సరఫరా

**భద్రాచలం, ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ ):**

ఎండలు తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో ఏజెన్సీ మండలాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలిసి మండలాల వారీగా పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగించాలని సూచించారు.మిషన్ భగీరథ పైప్‌లైన్లు, మోటార్లు ఎక్కడైనా మరమ్మత్తులలో ఉంటే 24 గంటల్లోనే సరిచేసి నీటి సరఫరా పునరుద్ధరించాలని, ప్రతి అంశంపై నివేదికలను సమయానికి అందించాలని ఆదేశించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కూడా సూచించారు.ప్రత్యేకంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని మారుమూల గ్రామాలు--- పూసగుప్ప, బోధవెల్లి, కూర్నవల్లి, లక్ష్మీపురం, సుబ్బంపేట ప్రాంతాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా కచ్చితమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండలంలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి, సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఎండాకాలంలో మూడు నెలలు తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున బోర్లు, సోలార్ వ్యవస్థలు, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు తెలిపారు.ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, అవసరమైన మరమ్మత్తులు వేగంగా పూర్తి చేసి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ పవర్ వేణు తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదలే బాటగా..
# ప్రవృత్తే శ్వాసగా ప్రసాద్ బాబు ప్రస్థానం

## గ్రామీణ మట్టిలో విరిసిన ఆంగ్ల పారిజాతం.
## ఆనాటి 'ఉత్తరం'.. నేటికీ చెదరని జ్ఞాపకం.
## త్రివేణి సంగమంలా మూడు పీజీలు.
## సామాజిక బాధ్యత: ఉపాధ్యాయ నేతగా.










**భద్రాచలం, ఏప్రిల్ 25 (ప్రజాప్రతిభ): రిపోర్టర్ బబ్బురాయుడు.**

ప్రతిభ అనేది వారసత్వంగా వచ్చే ఆస్తి కాదు, అది నిరంతర సాధనతో చెక్కుకున్న శిల్పం. ఒక సామాన్య గ్రామీణ విద్యార్థి అసాధారణ శిఖరాలను అధిరోహించడం వెనుక ఎంతటి కృషితో కూడిన తపస్సు ఉంటుందో పొడకలపల్లి శాంతి వర ప్రసాద్ బాబు జీవితం నిరూపిస్తుంది. ప్రస్తుతం భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న ఆయన ప్రయాణం ప్రతి విద్యార్థికీ ఒక దిక్సూచి అని చెప్పుకోవాలి.

**గురుశిష్య సంబంధం: ఏకలవ్య సాధన.**

దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు సాదాసీదాగా సాగిన విద్యాప్రస్థానం, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక గొప్ప మలుపు తిరిగింది. ఆంగ్ల భాషపై పట్టు సాధించే క్రమంలో తన గురువు బ్రహ్మం సార్ పట్ల ఉన్న అచంచలమైన గౌరవంతో, ఆయన ఇంటి వద్దకే వెళ్లి మరీ మెళకువలు నేర్చుకున్నారు ప్రసాద్ బాబు. గురువుపై ఉన్న ఆ నమ్మకమే ఆయనను కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టింది.

**ఆనాటి 'ఉత్తరం'.. నేటికీ చెదరని జ్ఞాపకం.**

నేటిలా సెల్‌ఫోన్లు లేని ఆ కాలంలో.. ప్రసాద్ బాబు సాధించిన విజయం గురించి కళాశాల యాజమాన్యం ఒక ఉత్తరం రాసింది. "నువ్వు ప్రథమ స్థానంలో నిలిచావు.. వచ్చి బహుమతి తీసుకో" అని ఆనాడు వారు రాసిన ఆ ఉత్తరం ఆయన జీవితంలో ఒక గొప్ప మలుపు. ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందుకున్న ఆ వెయ్యి రూపాయల నగదు బహుమతి కంటే, తన ప్రతిభను గుర్తిస్తూ వచ్చిన ఆ ఉత్తరాన్ని ఆయన నేటికీ ఒక అపురూప జ్ఞాపకంగా దాచుకున్నారు. అదే ఆయనను ఉన్నత శిఖరాల వైపు నడిపించిన తొలి ప్రేరణ.

**త్రివేణి సంగమంలా మూడు పీజీలు.**

ప్రసాద్ బాబు జ్ఞాన దాహం సామాన్యమైనది కాదు. ఏకంగా మూడు విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడం ఆయన ప్రత్యేకత. ముప్పేట చదువు ఎం.ఏ. ఇంగ్లీష్, ఎం.ఏ. ఎకనామిక్స్‌తో పాటు మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు.

సెట్ విజేత రెండు భిన్న ధ్రువాల వంటి సబ్జెక్టుల్లో పాండిత్యం సంపాదించి, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణత సాధించారు.

డీఎస్సీ విజయం 2008 డీఎస్సీలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే బీసీ–ఏ కేటగిరీలో జిల్లా టాపర్‌గా నిలిచిన ఘనత ఆయన సొంతం.

**సామాజిక బాధ్యత: ఉపాధ్యాయ నేతగా.**

ప్రస్తుతం ఆయన తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శిగా, అలాగే ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ భద్రాచలం మండల కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ఉపాధ్యాయ లోకానికి అండగా నిలుస్తున్నారు.

**జ్ఞాపకాల ప్రాంగణం,కృతజ్ఞతా భావం.**

తాను చదువుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, భద్రాచలం ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే నేడు ఉపాధ్యాయుడిగా పనిచేయడం ప్రసాద్ బాబుకు ఒక మధురమైన అనుభూతి. ఈ సందర్భంగా ఆయన ఒక విషయాన్ని బలంగా నమ్ముతారు – తాను ఈ స్థాయిలో ఉండటానికి కారణం తనకు విద్యను బోధించిన గురువులే అని. "నాకు అక్షరం నేర్పిన ఆదిగురువుల నుంచి, నా మేధస్సును తీర్చిదిద్దిన ఉన్నత విద్యా గురువుల వరకు.. ప్రతి ఒక్కరికీ నేను జీవితాంతం రుణపడి ఉంటాను" అని ఆయన ఎంతో వినమ్రంగా పేర్కొన్నారు.

**భవిష్యత్ లక్ష్యం: పరిశోధన దిశగా.**

జ్ఞాన సముపార్జనలో ఆయన ఇంకా తృప్తి చెందలేదు. విద్యా రంగంలో మరింత లోతైన అవగాహన కోసం డాక్టరేట్ పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రస్తుతం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగా ఇటీవల సికింద్రాబాద్‌లోని వెస్లీ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ సదస్సులో పాల్గొని "నూతన విద్యా విధానం–2020లో ఆంగ్ల ఉపాధ్యాయుల పాత్ర" అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సైతం సమర్పించారు. నిరంతర కృషితో ఏదైనా సాధ్యమే" అని నిరూపిస్తూ.. అక్షరాన్ని ఆయుధంగా, వినయాన్ని ఆభరణంగా మార్చుకున్న శాంతి వర ప్రసాద్ బాబు అటు ఉపాధ్యాయులకు, ఇటు విద్యార్థులకు నిలువెత్తు స్ఫూర్తిప్రదాత.

## రైతు సంక్షేమమే లక్ష్యంబివరి కొనుగోలు
# కేంద్రాల ప్రారంభం, కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ న్యూస్:**





రైతును రాజుగా చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. భూపాలపల్లి మండలంలోని వేషాలపల్లి, కాసింపల్లి,గొర్లవీడు, వజినపల్లి, నేరేడుపల్లి, గూడాపల్లి, కొంపల్లి, పుల్లూరు రామయ్య పల్లి గ్రామాల్లో పిఏసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మద్దతు ధరకు, ఎలాంటి కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను అధిగమిస్తూ సాగునీటి సమస్యలను పూర్తిగా పరిష్కరించామని తెలిపారు. రైతు పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ యొక్క ఆర్పిఎఫ్ 18 నుండి 20 వరకు, బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా యాజమాన్లకు తెలియచేయడం వల్ల ధాన్యంలో చాలు ఉండదని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్న రైతులు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# జాతీయ జర్నలిస్టుల సమావేశం విజయవంతం

## - ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన కార్యక్రమం

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ న్యూస్:**

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్లో నిర్వహించిన నేషనల్ యూనియన్ ఆఫ్ ఇండియా జాతీయ జర్నలిస్టుల సమావేశాలు విజయవంతమయ్యాయని టీఎస్ జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ తెలిపారు. ఈ సమావేశాలకు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి జర్నలిస్టు ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పేర్కొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో టిఎస్జేయూ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు,సంక్షేమం,భద్రత,హక్కుల సాధన వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో పలువురు రాష్ట్రాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించగా,జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక సూచనలు వచ్చినట్లు చెప్పారు.జర్నలిస్టుల పిల్లలకు విద్యా రాయితీలు,హెల్త్ కార్డులు,గృహ పథకాలు,బీమా,పెన్షన్ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించినట్లు వివరించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన జర్నలిస్టు నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమావేశాలు జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని, టీఎస్జేయూ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి అనిల్ నేతృత్వంలో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.




# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## - సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి




**ములకలపల్లి , ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని మూకమామిడి గ్రామపంచాయతీ మూడోవ వార్డు లో ఐదు లక్షల రూపాయలు ఎంపీ నిధుల నుండి 90 మీటర్ల పొడవుతో మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులను శనివారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి. అనంతరం మాట్లాడుతూ మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం తో గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరిందని, గ్రామంలో రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఇకపై ఆ సమస్య తీరుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మూకమామిడి పంచాయతీ పరిధిలో అన్ని గ్రామల అభివృద్ధికి మరిన్ని నిధులు తెచ్చి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు సర్పంచ్ కి పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడోవ వార్డు సభ్యులు బచ్చేల చైతన్య కుమారి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, రింగు బాలకృష్ణ, బచ్చల రాజేష్, కోండ్రు శ్రీను, చర్ల హృదయరాజు, ఏనగనీటి బుచ్చయ్య, మిరియాల అరవింద్, కాంట్రాక్టర్ కొండవీటి రాజారావు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి శుద్ధిపై అవగాహన సదస్సు

## - సర్పంచ్ కోర్సా చంద్రలేఖ
## - ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్



**ములకలపల్లి, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రంలోని విజయపురికాలనీలో శనివారం మిషన్ భగీరథ నీరు శుద్ధి చేసే విధానం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. నీరు శుద్ధి చేసే విధానాన్ని గ్రామీణ నీటి సరఫరా అశ్వారావుపేట ల్యాబ్ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి సర్పంచ్ కోర్స చంద్రలేఖ, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, పంచాయతీ కార్యదర్శి చేకూరి రవి, వార్డ్ సభ్యులు ముదిగొండ శ్రీను, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్, ల్యాబ్ సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మలేరియా పై అవగాహన ర్యాలీ

## - దోమల నివారణే కీలకం
## - పరిసరాల పరిశుభ్రత ముఖ్యం
## - మంగపేట వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి



**ములకలపల్లి , ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా ములకలపల్లి మండలంలోని మంగపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. ములకలపల్లి మండల హెడ్ క్వార్టర్ లో సరస్వతి శిశుమందిర్ స్కూల్ నుండి సాయిబాబా టెంపుల్ వరకు ర్యాలీ కొనసాగింది. దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, మలేరియా నిర్మూలనపై నినాదాలు చేశారు. ములకలపల్లి ప్రధాన సెంటర్ నందు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పిలు ఆశాలు, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగుళ్ళ గోశాల
# గోమాతలకు దాన బస్తాల వితరణ



**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ న్యూస్:**

గణపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు మండలంలోని పరశు రాంపల్లి గ్రామానికి చెందిన ఉడుత తిరుపతి, సంధ్య దంపతులు సంధ్య తండ్రి నగరంపల్లి గ్రామానికి చెందిన గొర్రె లింగయ్య 9 సంవత్సరాల వర్ధంతి సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా గోశాలకు దాన బస్తాలు అందజేయడం. ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన తిరుపతి, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## అర్హులైన పాత్రికేయులకు నిబంధనల
# ప్రకారం అక్రిడేషన్ కార్డులు మంజూరు
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ న్యూస్:**

అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం మధ్య సమాచార వారధులుగా పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. 2026--2028 సంవత్సరాలకు చెల్లుబాటు అయ్యే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్వో ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియపై వివరాలు వెల్లడించారు. దరఖాస్తుల పరిశీలనలో సంస్థ గుర్తింపు పత్రం, విద్యార్హతలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు మీడియా ప్రతినిధుల నుంచి 330 ఆన్లైన్ దరఖాస్తులు అందాయని, వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని డీపీఆర్వోను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీపీఆర్వో శీలం శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు క్యాతం సతీష్ కుమార్, మంతెన సమ్మయ్య, ఎర్రం సతీష్ కుమార్, మోబిన్ అహ్మద్, జి. సారేశ్వరరావు, పాలకుర్తి మధు తదితరులు పాల్గొన్నారు. సామంతుల శ్యామ్ ప్రసాద్, జల్దీ రమేష్, మహమ్మద్ షమీ, అజ్మీర డాకు నాయక్ సమావేశానికి హాజరు కాలేకపోయారు.

## అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో
# ఈసిసిఈ, గ్రాడ్యుయేషన్ డే

**మహబూబాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)**




మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో శనివారంనందమూరి నగర్ అంగన్వాడీ కేంద్రం లో జగన్ కాలనీ, సిగ్నల్ కాలనీ, విక్రమ్ నగర్,యాదవ నగర్ అంగన్వాడి కేంద్రాల పిల్లలందరికీ కలిపి స్థానిక నందమూరి నగర్ లోని అంగన్వాడి కేంద్రం లో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈసీసీఈ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత గౌరవ అతిథులుగా 33 వ వార్డు కౌన్సిలర్ బి అజయ్ సారథి రెడ్డి 25వ వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్యాశ్రావణ్ , 24వ వార్డు కౌన్సిలర్ సల్వాది దిలీప్,26వ వార్డు కౌన్సిలర్ మాలోత్ శ్రీదేవి బాలు పాల్గొని మాట్లాడారు అనంతరం తల్లితండ్రులకు,పిల్లల యొక్క పుష్టిక ఆహారం పై అవగాహన కల్పించే విధంగా ఏర్పాటు చేసిన చిత్ర పాటలు లో ఉన్న ప్రతీ ఒక్క ఆహార పదార్థం వాటి వల్ల వచ్చే పోషక విలువల గురించి చాలా వివరణాత్మకంగా వివరించారు. అంతరం టీచర్లు కౌన్సిలర్లు కలసి సూపర్వైజర్ కవిత ను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సౌమ్యశ్రీ,మహాముద, సరిత, వరలక్ష్మి మరియు తల్లిదండ్రులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మాదరబోయిన విజయ్ కుమార్, గండు మురళి,తదితరులు పాల్గొన్నారు.

## 'ఎవలుల్లో..
# అమ్మ పాట'కు క్లాప్ పడింది

- మమకారానికి మెలోడీ.. తల్లిప్రేమను తడిమే భావోద్వేగ గీతం
- జబర్దస్త్ ఫేం సౌజన్య ప్రధాన పాత్రలో ప్రత్యేక ఆకర్షణ
- గోదావరిఖని సప్తగిరి కాలనీలో ఘన ప్రారంభం





**రామగుండం, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

తల్లిప్రేమ, త్యాగం, మమకారాన్ని హృదయాలను కదిలించేలా ఆవిష్కరించే ప్రత్యేక గీతం "ఎవలుల్లో... అమ్మ పాట" షూటింగ్ గోదావరిఖని సప్తగిరి కాలనీలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ భావోద్వేగ ప్రాజెక్ట్‌ను దర్శకుడు చెలకల శ్రీనివాస్ యాదవ్ సున్నితంగా తెరకెక్కిస్తున్నారు.ప్రారంభోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. స్థానిక ప్రముఖులు, కళాకారులు, అభిమానులు భారీగా హాజరై చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ గీతంలో ప్రధాన పాత్రలో జబర్దస్త్ ద్వారా పేరుపొందిన సౌజన్య తన నటనతో కొత్త కోణాన్ని చూపించనున్నారు. కొడుకు పాత్రలో ఆరే విశ్వ సాయి తేజ్ నటిస్తుండగా, ఛాయాగ్రహణ బాధ్యతలను నరేష్ వేల్పుల నిర్వహిస్తున్నారు.

**దర్శకుడు చెలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..**

"ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ స్థానం ప్రత్యేకం. ఆ అనుబంధాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపించేలా ఈ పాటను రూపొందిస్తున్నాం. ఇది ప్రేక్షకుల హృదయాలను తాకేలా ఉంటుంది" అని తెలిపారు.

షూటింగ్ పూర్తయ్యిన వెంటనే ఈ గీతాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది.భావోద్వేగాల తీరంలో ప్రేక్షకులను ముంచెత్తే 'అమ్మ పాట'... ఇప్పుడు నుంచే ఆసక్తి రేపుతోంది.

## హరిపిరాలలో ప్రపంచ మలేరియా
# దినోత్సవం మరియు వడదెబ్బపై అవగాహన సదస్సు

**తొర్రూర్, రూరల్ ఏప్రిల్ 25, (ప్రజా ప్రతిభ):**

తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హరిపిరాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డాక్టర్ పైండ్ల కిరణ్మయి పాల్గొని మలేరియా వ్యాప్తి, లక్షణాలు మరియు నివారణా చర్యలపై గ్రామస్తులకు వివరించారు.మలేరియాపై అవగాహన?డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ... మలేరియా అనేది ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఈ క్రింది అంశాలను వివరించారు లక్షణాలు విపరీతమైన చలితో కూడిన జ్వరం, తీవ్రమైన తలనొప్పి, ఒళు నొప్పులు, వాంతులు మరియు విపరీతమైన అలసట.ప్రమాదాలు వ్యాధి ముదిరితే రక్తహీనత లేదా మెదడు మలేరియాకు దారితీసే అవకాశం ఉంది.నివారణ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల నియంత్రణకు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.వడదెబ్బ నివారణ మరియు ఓఆర్ఎస్ పంపిణీపెరుగుతున్న ఎండల దృష్ట్యా, ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకుని విధులకు హాజరైన కూలీలకు ఈ సందర్భంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వడదెబ్బ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, ఎండలో పని చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ అవగాహన కల్పించారు.పాల్గొన్న



ప్రముఖులుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సి.హెచ్. స్వాతి, ఆశా కార్యకర్తలు సంధ్య మరియు మంజుల, గ్రామ పంచాయతీ సిబ్బంది భాస్కర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
### టియుసిఐ డిమాండ్

**తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 25, (ప్రజా ప్రతిభ):**



నిత్యం ప్రజల అవసరాల కోసం వస్తువుల ఎగుమతి, దిగుమతులు చేస్తూ కష్టపడుతున్న హమాలీ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ యూనియన్ (రిజిస్ట్రేషన్ నెం. 1917) ఆధ్వర్యంలో వెలికట్ట గ్రామంలో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రధాన డిమాండ్లుసంక్షేమ బోర్డు ఏర్పాటు భవన నిర్మాణ కార్మికుల తరహాలోనే హమాలీలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, దానికి రూ. 1000 కోట్లు కేటాయించాలి.పెన్షన్ సౌకర్యం వృత్తి నుండి రిటైర్ అయిన హమాలీ కార్మికులకు నెలకు రూ. 5000 పెన్షన్ అందించాలి.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి హమాలీ కార్మికుడికి ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి.చట్టపరమైన రక్షణ హమాలీలకు సమగ్ర వేతన చట్టం చేయడంతో పాటు, హమాలీ రేట్లపై ప్రభుత్వం స్పష్టమైన జీవో విడుదల చేయాలి.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా 11 కోట్ల మంది హమాలీలు తమ జీవితాలను శ్రమకే అంకితం చేస్తున్నారని, వారి హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. టియుసిఐ తొర్రూరు ఏరియా కమిటీ అధ్యక్షుడు ఎండి షరీఫ్ మాట్లాడుతూ... రాబోయే 140వ మే డే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. నూతన కమిటీ ఎన్నిక ?సమావేశం అనంతరం వెలికట్ట గ్రామానికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఅధ్యక్షులు కొత్తపల్లి రవి అధ్యక్షులు బంధు సోమయ్యఉపాధ్యక్షుడు జాటోతు కిషన్ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి యాకయ్యసహాయ కార్యదర్శి జాటోతు లచ్చిరాంకోశాధికారి పింగిలి వెంకన్నవీరితో పాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మరియు స్థానిక కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య కళాశాల,వసతి భవనం పనులు వేగవంతం చేయాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ న్యూస్:**

వైద్య కళాశాల మరియు వైద్య విద్యార్థుల వసతి భవనం (హాస్టల్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, టీజీఎంఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో లేవని, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నప్పటికీ పనులు ఆలస్యమవ్వడం సరికాదన్నారు. పనుల్లో వేగం పెంచేందుకు లేబర్ మొబిలైజేషన్‌ను పెంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరపు వైద్య అడ్మిషన్లు పూర్తి అయి విద్యార్థులు కళాశాలకు రానున్న నేపథ్యంలో, అప్పటికి అన్ని నిర్మాణ పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా బెడ్స్, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, టిజి ఎం ఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మన జనగణన, మన అభివృద్ధి, స్వీయ గణనలో

# ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్వీయ గణనలలో పాల్గొనాలి

**ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు జనగణలో పాల్గొనే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలి,**

**ఏప్రిల్ 26 ఆదివారం నుండి మే 11 వరకు స్వీయ గణన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి,**

**ప్రభుత్వం భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి,**

**మన ఇసుక మన వాహనం పథకం ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే ఇసుక కేటాయింపులు చేయాలి,**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,**





మహబూబాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లాలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, సంబంధిత అధికారులతో మన జనగణన, మన అభివృద్ధి, స్వయం గణన, ప్రభుత్వ భూముల పరిరక్షణ, సాదా బయినామాల పరిశీలన, మన ఇసుక వాహనం పథకం అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద ప్రజా భాగస్వామ్య కార్యక్రమం జనాభా గణన 2027,కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26 ఆదివారం నుండి మే 10 వరకు జిల్లాలో స్వయం గణన కార్యక్రమం కొనసాగుతుందని ఇందులో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు, ఇండ్ల జాబితా గణన, జనాభా గణన మొదటి దిశ మే 11, 26 నుండి జూన్ 9 26 వరకు (30) రోజులు కొనసాగుతుందని, ప్రతి ఇంటి సమాచారం నమోదు చేయబడుతుందని, ఇంటి పరిస్థితి సౌకర్యాలు ప్రాథమిక సమాచారం సేకరించబడుతుందన్నారు,స్వీయ గణన ఆన్లైన్ పోర్టల్ వెబ్సైటును సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే గణనలో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినప్పుడు మీ ఐడి తెలియపరచాలని తెలిపారు,జనగణన వల్ల ప్రతి ఒక్కరి భవిష్యత్తు కార్యచరణ విధానాలకు ఖచ్చితమైన ఆధారం, వనరుల సరి అయిన పంపిణీ, ప్రణాళికలు, మెరుగైన సౌకర్యాలు పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తమ ప్రాంతాల అభివృద్ధికి సహాయ, సహకారాలు పథకాల అమలు జనాభా గణాంకాలు ద్వారా వెల్లడించడం జరుగుతుందన్నారు,మీ సమాచారం పూర్తిగా సురక్షితంగా ఉంటుందని, జనాభా లెక్కల చట్టం 1948 ప్రకారం మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, పేర్లు గుర్తింపు బహిర్గతం చేయబడవు, పనులు లేదా ఇతర ఏ దర్యాప్తుల ప్రయోజనాల కోసం ఈ సమాచారాన్ని ఉపయోగించబడదన్నారు,సర్వే సిబ్బంది గుర్తించబడిన వారు వచ్చినప్పుడు ఖచ్చితమైన సంపూర్ణమైన వివరాలు ఇవ్వాలని, మీరు సరియైన సమాచారం భవిష్యత్తులో అనేక విధాలుగా ఉపయోగపడుతుందని జనాభా గణనలో గర్వంగా పాల్గొనాలని, దేశ అభివృద్ధికి సహకరించాలని అన్నారు,జిల్లాలో ఈ జనాభా గణన కార్యక్రమం నిర్వహణ కోసం సుమారు (1764) మంది సిబ్బందిని నియమించడం జరిగిందని వారికి రెండు దఫాలుగా శిక్షణ పూర్తి చేయడం జరిగిందనీ, ఇప్పటికే ప్రింటర్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా తదితర సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడం జరుగుతుందని, మరింత ప్రచారం నిర్వహించి ఈ జనాభా గణన కార్యక్రమాన్ని చేయడం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు, ప్రతి ఒక్క అధికారి మండల స్థాయి అధికారి వారికి కేటాయించిన ప్రకారం సర్వే సిబ్బందికి సహకరిస్తూ ఉండాలని సూచించారు,జిల్లాలోని ప్రభుత్వ భూములను పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అక్రమంగా అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు, సాదా బైనామాలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలన్నారు.మన ఇసుక మన వాహనం పథకం ద్వారా ఆన్లైన్ లో మాత్రమే ఇసుక విక్రయాల కూపన్లను పంపిణీ చేయాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు,ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, అన్ని మండలాల తహసిల్దార్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినిలకు రోటరీక్లబ్ చేయూత

## యాభై సైకిళ్ళ పంపిణీ








మహబూబాబాద్ ఏప్రిల్ 25( ప్రజా ప్రతిభ)

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థిని లకు మహబూబాబాద్ రోటరీ క్లబ్ చేయూతనందించింది. పాఠశాల దూరభారాన్ని తగ్గించేందుకు 50 సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. జూబ్లీహిల్స్ రోటరీక్లబ్ సౌజన్యంతో స్థానిక ఇందిరా పాఠశాల వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్-3150 రోటరీక్లబ్ గవర్నర్ సోమవరపు వెంకటరాంప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అతిథులుగా నల్ల వెంకట హన్మంత రెడ్డి, వి. బాలకోటి రెడ్డి, పంగులూరి కళ్యాణ్, అసిస్టెంట్ గవర్నర్ సందసాని నరేష్, డిసిసి అధ్యక్షులు ఉమా మురళీ నాయక్, బైద్యనాథ్, మహబూబాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షుడు మాలె నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ లీడర్లు వద్దుల సురేందర్ రెడ్డి, సెక్రటరీ జంగాల విజయ్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా గవర్నర్ ఎస్వీ రాంప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థినుల సహాయార్థం యాభై సైకిళ్ళు పంపిణీ చెయ్యడం సమాజంపట్ల రోటరీక్లబ్ చిత్తశుద్ధిని తెలియజేస్తోందని అన్నాడు. సేవకు మారుపేరుగా నిలుస్తున్న రోటరీక్లబ్ స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహిస్తోందని కొనియాడారు. ప్రభుత్వ స్కూళ్ళలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు లాప్టాప్ లు, టీవీలు, కంప్యూటర్లు, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యశిబిరాలు, నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు, వృద్ధులకు వినికిడి యంత్రాలు, పొలియోమీద యుద్ధం, రెండువేల మంది విద్యార్థినిలకు రీయుసబుల్ ప్యాడ్లు లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన ఘనత మహబూబాబాద్ రోటరీక్లబ్ ది అని అన్నారు. గత పద్దెనిమిదేళ్లుగా సుమారు పదికోట్ల రూపాయల విలువచేసే సేవా కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణలోనే ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఘనత మహబూబాబాద్ రోటరీక్లబ్ ది అని అన్నారు. మున్ముందు సేవలు మరింత విస్తృతంగా చేయాలని కోరారు. అనంతరం అతిధులకు బొకే శాలువతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈకార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీడర్ బిక్కి వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజర్ తోర్నాల నగేష్ కుమార్, ట్రెజరర్ శంతన్ రామరాజు, సీనియర్ రొటేరియన్లు బోనగిరి గిరిధర్ గుప్తా, బొల్లం శ్రీనివాస్, జంగాల నర్సింహారావు, కళ్లెం వెంకట్ రెడ్డి, లక్ష్మీ నర్సింహారావు, ముల్లంగి మోహన్ రెడ్డి, దూదికట్ల సత్యం, ఓదెల శివకుమార్, వల్లాల రమేష్, వనమాల సురేష్, అచ్చ శ్రీనివాస్, విధ్యర్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నుండి కే

# అనంతరెడ్డి, ఎస్.కె మదార్, బానోత్ రామ్ సింగ్‌లను బహిష్కరణ

**ముఠా రాజకీయాలకు అడ్డుకట్ట**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా,**

**పార్టీ పేరుతో చందాల దందా ఆరోపణలు -- అనంతరెడ్డి, మదార్, రామ్ సింగ్ ల బహిష్కరణ.**


**క్రమశిక్షణ ఉల్లంఘనకు గట్టి సమాధానం -- రాష్ట్ర కార్యదర్శి అశోకన్నా నిర్ణయం.**

**స్వలాభాల కోసం పనిచేస్తున్నారంటూ ముగ్గురు నేతలపై చర్యలు.**

**పార్టీ నిర్ణయాలను పట్టించుకోలేదని ఆరోపణ**

**ముగ్గురిని పూర్తిగా బహిష్కరించిన న్యూ డెమోక్రసీ.**

మహబూబాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)


CPI (M-L) NEW DEMOCRACY
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
Telangana State Committee
CP Bhavan, 2-1-716 (B-34), (F-1), Vidyanagar Railway Station Raod, Vidyanagar, Hyderabad - 500044.
State Secretary
Ashok
Dt.25-04-2026

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నుండి కే అనంతరెడ్డి, ఎస్.కె మదార్, బానోత్ రామ్ సింగ్ లను బహిష్కరణ.

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా.

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా కీలక నిర్ణయం ప్రకటిస్తూ కె అనంతరెడ్డి, ఎస్.కె మదర్, బానోత్ రామ్ సింగ్‌లను పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని బాధ్యతల నుండి పూర్తిగా బహిష్కరించినట్లు వెల్లడించారు. గత ఆరు నెలలుగా పార్టీ నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రకటనలో అశోకన్నా మాట్లాడుతూ, ఈ ముగ్గురు నాయకులు పార్టీ విధానాలను అమలు చేయకుండా ముఠా రాజకీయాలకు పాల్పడుతూ, పార్టీ పేరుతో చందాలు వసూలు చేయడం, స్వలాభాల కోసం కార్యకలాపాలు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీ ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గత నెల ఖమ్మంలో ఈ ముగ్గురు పార్టీకి తెలియకుండా ముఠా సమావేశం నిర్వహించడం, బాధ్యులకు సమాచారం ఇవ్వకపోవడం వంటి చర్యలను రాష్ట్ర కమిటీ తీవ్రంగా పరిగణించిందని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర కమిటీలో విస్తృతంగా చర్చించి వారి చర్యలు తప్పని తేల్చినా, వారు మార్పు చూపకుండా మళ్లీ ముఠా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయాలను పట్టించుకోకుండా తమ స్వంత విధానాలను అమలు చేయడం ద్వారా పార్టీ క్రమశిక్షణను భంగం కలిగిస్తున్నారని అన్నారు. ఇకపై ఈ ముగ్గురికి పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ ప్రజలు, వ్యాపారులు, కాంట్రాక్టర్లు, వివిధ సంస్థలు వీరికి ఎలాంటి సహకారం అందించవద్దని అశోకన్నా విజ్ఞప్తి చేశారు. పార్టీ పేరుతో చందాలు వసూలు చేయడం లేదా కార్యకలాపాలు నిర్వహించడం సరికాదని హెచ్చరించారు. పేద ప్రజల హక్కుల కోసం, భూమి విముక్తి కోసం పోరాడుతున్న విప్లవ పార్టీని కాపాడటానికి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతిఘటన పోరాటాలను బలోపేతం చేయాల్సిన నాయకులే స్వలాభాల కోసం కమిషన్ల దందాలకు పాల్పడడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ బహిష్కరణ నిర్ణయం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. పార్టీ క్రమశిక్షణను కాపాడేందుకు కఠిన చర్యలు తప్పవని నాయకత్వం సంకేతాలు ఇస్తోంది.

అశోక్
కార్యదర్శి
సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ
తెలంగాణ రాష్ట్ర కమిటీ

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా కీలక నిర్ణయం ప్రకటిస్తూ కె అనంతరెడ్డి, ఎస్.కె మదర్, బానోత్ రామ్ సింగ్‌లను పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని బాధ్యతల నుండి పూర్తిగా బహిష్కరించినట్లు వెల్లడించారు. గత ఆరు నెలలుగా పార్టీ నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రకటనలో అశోకన్నా మాట్లాడుతూ, ఈ ముగ్గురు నాయకులు పార్టీ విధానాలను అమలు చేయకుండా ముఠా రాజకీయాలకు పాల్పడుతూ, పార్టీ పేరుతో చందాలు వసూలు చేయడం, స్వలాభాల కోసం కార్యకలాపాలు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీ ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గత నెల ఖమ్మంలో ఈ ముగ్గురు పార్టీకి తెలియకుండా ముఠా సమావేశం నిర్వహించడం, బాధ్యులకు సమాచారం ఇవ్వకపోవడం వంటి చర్యలను రాష్ట్ర కమిటీ తీవ్రంగా పరిగణించిందని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర కమిటీలో విస్తృతంగా చర్చించి వారి చర్యలు తప్పని తేల్చినా, వారు మార్పు చూపకుండా మళ్లీ ముఠా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయాలను పట్టించుకోకుండా తమ స్వంత విధానాలను అమలు చేయడం ద్వారా పార్టీ క్రమశిక్షణను భంగం కలిగిస్తున్నారని అన్నారు. ఇకపై ఈ ముగ్గురికి పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ ప్రజలు, వ్యాపారులు, కాంట్రాక్టర్లు, వివిధ సంస్థలు వీరికి ఎలాంటి సహకారం అందించవద్దని అశోకన్నా విజ్ఞప్తి చేశారు. పార్టీ పేరుతో చందాలు వసూలు చేయడం లేదా కార్యకలాపాలు నిర్వహించడం సరికాదని హెచ్చరించారు. పేద ప్రజల హక్కుల కోసం, భూమి విముక్తి కోసం పోరాడుతున్న విప్లవ పార్టీని కాపాడటానికి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతిఘటన పోరాటాలను బలోపేతం చేయాల్సిన నాయకులే స్వలాభాల కోసం కమిషన్ల దందాలకు పాల్పడడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ బహిష్కరణ నిర్ణయం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. పార్టీ క్రమశిక్షణను కాపాడేందుకు కఠిన చర్యలు తప్పవని నాయకత్వం సంకేతాలు ఇస్తోంది.

## హరిపిరాల గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఉపాధి కూలీల కృతజ్ఞతలు



తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 25, (ప్రజా ప్రతిభ):

హరిపిరాల గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీల సౌకర్యార్థం గ్రామపంచాయతీ యంత్రాంగం తీసుకున్న చర్యల పట్ల కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన మంచినీటి సౌకర్యాన్ని (వాటర్) మరియు ఎండ తగలకుండా చలువ పందిళ్లు (నీడ) ఏర్పాటు చేయడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ... ఎండలు మండిపోతున్న తరుణంలో మా ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, కనీస సౌకర్యాలు కల్పించినందుకు గ్రామ సర్పంచ్ చెంచర్ల స్వాతి, ఉప సర్పంచ్ వెంకన్న మరియు పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్య అంశాలు?మంచినీటి వసతి పని ప్రదేశంలో కూలీలకు సరిపడా తాగునీరు అందుబాటులో ఉంచారు.నీడ సౌకర్యం విశ్రాంతి సమయంలో ఎండ తగలకుండా నీడను సమకూర్చారు.పాలకవర్గ కృషి కూలీల ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ సౌకర్యాలు కల్పిస్తున్న గ్రామ పంచాయతీకి ధన్యవాదాలు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి కూలీలకు అన్ని వసతులు కల్పించి, పనులను సజావుగా సాగేలా చేస్తున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ ప్రెస్ నోట్ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.


## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను**

**ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**







జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ న్యూస్:

గణపురం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన లబ్ధిదారులకు 47 మందికి 47,05,452/- రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని గణపురం, పరశు రాంపల్లి,గొల్లపల్లి,చల్వార్ లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే



బయ్యారం, ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 25.

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకన్నగూడెం వరకు బీటీ రోడ్డు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రితో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఈ రహదారి ఎంతో కీలకమని,ఈ రోడ్డు మంజూరు అయితే ఆ ప్రాంత అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మంత్రి సీతక్క వినతిని సానుకూలంగా పరిశీలించి అతి త్వరలోనే రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,మాజీ సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీత గంగిశెట్టి జగదీశ్వర్‌కు ఘన సన్మానం

**హుజురాబాద్ గ్రంథాలయ పాలకురాలు మారమూళ్ల కనక లక్ష్మి గ్రంథాలయంలో సన్మానం.**

**గత 15సం సమాజం కొరకు నేనున్నాను అనే విధంగా అనేక సామాజిక సేవలు.**

**అమెరికాకు సంబంధించిన పూణేలో లూసియానా యూనివర్సిటీచే డాక్టరేట్ పట్ల హర్షం.**

**ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్.**



హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ:

స్థానిక పూర్వఉపాధ్యాయులు గంగిశెట్టి జగదీశ్వర్ ను గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన సందర్భంగా హుజురాబాద్ గ్రంథాలయ పాలకురాలు మారమూళ్ల కనక లక్ష్మి స్థానిక గ్రంథాలయంలో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, డాక్టరేట్ గ్రహీత గంగిశెట్టి జగదీశ్వర్ ను సన్మానించి ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 15 సంవత్సరములుగా సమాజం కొరకు నేనున్నాను అనే విధంగా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిరంతరము చేస్తున్న గంగిశెట్టి జగదీశ్వర్ అమెరికాకు సంబంధించిన పూణేలోని లూసియానా యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ పొందడము పట్ల హర్షం వ్యక్తం చేశారు. తాను అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థికంగా చేయూత నందించడంతో పాటు సమాజంలోని ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు ఆడపడుచులకు తన వంతుగా ఆర్థికంగా సేవలందించినందుకు ప్రతిఫలంగా లూసియానా యూనివర్సిటీచే గౌరవ డాక్టరేట్ పొందడం హుజురాబాద్ ప్రాంత ప్రజలకు గర్వకారణమని సంతోషాన్ని వ్యక్తం చేసినారు. ఇక ముందు కూడా వారు ఇటువంటి సామాజికపరమైనటువంటి సేవలను నిరంతరము కొనసాగిస్తూ, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునిగా రేపటి భావితరానికి బాటలు వేసే విద్యార్థులకు తన వంతుగాచేయూతనందించాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, తిరునహరి రమేష్, నరసింహారెడ్డి, జ్యోతి, బొంగోని రవీందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతము చేసినారు.

# 8 ఇంక్లైన్ కాలనీలో వేసవి సెలవుల క్రీడల శిక్షణ శిబిరం



రామగుండం ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)

8 ఇంక్లైన్ కాలనీ లో సింగరేణి యాజమాన్యం వేసవి సెలవుల సందర్భంగా ఉద్యోగుల, పరిసర ప్రాంత పిల్లల కోసం 25 రోజుల పాటు ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్జి-2 ఏరియా యాజమాన్యం ఈ నెల 27 నుండి మే నెల 21 తేది వరకు వాలి బాల్,పుట్ బాల్, బాస్కెట్ బాల్ క్రీడలలో నైపుణ్యము పెంపొందించడానికి ఉచిత శిక్షణ శిబిరాన్ని 8 ఇంక్లైన్ కాలనీ అబ్దుల్ కలాం స్టేడియం నందు ఈ నెల 27 తేది సాయంత్రం 5 గం. లకు ప్రారంభించునున్నందున ఆసక్తి గల 18 సం. లోపు వారు ఈ నెల 26 వ తేదిలోపు ఆర్జి-2 జిఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్ లో పేర్లు నమోదు చేసుకోగలరని ఆర్జి-2 అధికార ప్రతినిధి అరవింద్ రావు ఏజిఎం పర్సనల్ ఒక ప్రకటనలో తెలియజేశారు

# హుజూరాబాద్‌లో కోతుల బెడదకు మోక్షం

**2026-27 బడ్జెట్లో కేటాయించిన రూ.4 లక్షలు 30 వార్డులలో కోతుల తరలింపు ప్రక్రియ.**

**హుజూరాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని.**







హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ పట్టణంలోని ప్రజలను బెంబేలెత్తిస్తున్న కోతుల బెడదకు ఎట్టకేలకూ పరిష్కారం లభించింది. 2026-27 బడ్జెట్లో కేటాయించిన రూ.4 లక్షలతో, 30 వార్డుల్లో కోతులతరలింపు ప్రక్రియను హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని ప్రారంభించారు. మున్సిపల్ పాలకవర్గం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏళ్లనాటి సమస్య తీరనుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన..

**రాష్ట్ర ప్రభుత్వ విప్: అంబారిపేట.**






వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజక వర్గం, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారి పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి శనివారం ఘనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావాలని ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య శాఖ అధికారులు ,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బేగంపేట రోడ్డు ప్రమాదం మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి

**కారుతో ఢీకొట్టి యువకుడి ప్రాణం తీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**అధికారులకు మృతుని మేనమామ మబ్బు తిరుపతి విజ్ఞప్తి.. ఆందోళన చేస్తామని హెచ్చరిక**



మంథని ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):

రామగిరి మండలం బేగంపేట శివారులో ఈనెల 20వ తేదీ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, ప్రమాదానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని మేనమామ మబ్బు తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ముత్తారం మండలం మైదంబండ పంచాయతీ పరిధిలోని సర్వారం గ్రామానికి చెందిన పెయ్యల సాయి (23) ఓసీపీ-2లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని తెలిపారు.గత సోమవారం రాత్రి సాయి విధి నిర్వహణలో భాగంగా విధులకు వెళ్తుండగా, బేగంపేట వద్ద ముత్తారం గ్రామానికి చెందిన ఒక కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టిందని, ఈ ప్రమాదంలో సాయి అక్కడికక్కడే మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. కారుతో ఢీకొట్టి ప్రాణం తీసిన నిందితులను గుర్తించి పోలీసులు కఠినంగా శిక్షించాలని, పేదరికంలో ఉన్న సాయి తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో బంధువులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆకుల ఓదెలు, పిడుగు రవి, సాధుల వినయ్, ఊదరి శివ శంకర్, పందుల అజయ్ హెచ్చరించారు.

# మంథనిలో ఘోరం: నిద్రిస్తున్న అన్నపై పెట్రోల్ పోసి నిప్పంటించిన తమ్ముడు

**తల్లిని ఇంట్లోకి రానివ్వడం లేదని ఆగ్రహం.. కిటికీలో నుంచి పెట్రోల్ పోసి నిప్పు**

**నడింపల్లి గ్రామంలో దారుణం.. బాధితుడి పరిస్థితి విషమం**



మంథని ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):

కన్నతల్లిని ఇంట్లోకి రానివ్వడం లేదన్న ఆగ్రహంతో, ఒక తమ్ముడు నిద్రిస్తున్న అన్నపై పెట్రోల్ పోసి నిప్పంటించిన హృదయ విదారక ఘటన మంథని మండలంలో సంచలనం రేపింది. మండలంలోని లక్కేపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నడింపల్లి గ్రామంలో శనివారం ఈ దారుణం చోటుచేసుకుంది. గ్రామస్తులు మరియు పోలీసుల కథనం ప్రకారం.. నడింపల్లి గ్రామానికి చెందిన కొత్త రఘు (28), అతని తమ్ముడు అనిల్ (24) మధ్య తల్లిని ఇంట్లోకి రానిచ్చే విషయంలో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అన్నపై తీవ్ర కోపంతో ఉన్న అనిల్, శనివారం రఘు తన గదిలో నిద్రిస్తున్న సమయంలో కిటికీలో నుండి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో రఘు కేకలు వేస్తూ బయటకు రాగా, గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. తీవ్రంగా గాయపడిన రఘును వెంటనే మంథని ఆసుపత్రికి, అక్కడి నుండి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రఘు అక్కడ మృత్యువుతో పోరాడుతున్నాడు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు అనిల్ కోసం గాలిస్తున్నారు. తల్లి పట్ల చూపే ప్రేమ ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడంపై స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే, అన్నప్రసాన వేడుకలు: వింజపల్లి

వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కోహెడ, మండలం లోని వింజపల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే మరియు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహణ అంగన్వాడి టీచర్ సునిత అంజవ్వల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం మరియు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అన్నాడి శ్రీజ-జీవన్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్ సాయి భవాని ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి దశలో పిల్లలకు అందించే ప్రాథమిక విద్య సంస్కారాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులకు టోపీలు ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పిల్లల విద్య ప్రస్థానంలో ఈ వేడుక ఒక మధురమైన గుర్తుగా నిలిచింది తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ద్యాగటి సురేందర్, వార్డు సభ్యులు మంద స్రవంతి, ధర్మేందర్, అంగన్వాడి సహాయకురాలు ఆశ వర్కర్స్, బాలింతలు, పిల్లలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఆది శ్రీనివాస్

# చిత్రపటాలకు పాలాభిషేకం

### ఆర్టీసీ కార్మికులు వేములవాడ





**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడంతో కార్మికులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికులు కోరిన 32 డిమాండ్లలో 29 డిమాండ్లను పరిష్కరిస్తున్నట్లు ప్రకటించడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపో ఎదుట బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్న కార్మికులు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు మరియు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కార్మికులు ఘనంగా క్షీరాభిషేకం చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించడం సంతోషదాయకమని తమకు అండగా నిలిచిన ఆది శ్రీనివాస్ కు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వమని వారు కొనియాడారు. విజయోత్సవం అనంతరం కార్మికులు తమ తోటి కార్మికుడు శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమ్మె కాలంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. కార్మికుల గోడును విన్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇకపై విధుల్లో మరింత బాధ్యతగా పనిచేస్తామని కార్మికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిపో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నష్టపరిహారం ఇవ్వకుండా పనులేల?

### ఎన్‌హెచ్ అధికారులను అడ్డుకున్న పోతారం రైతులు

### మూడేళ్లుగా ఎదురుచూస్తున్నా అందని పరిహారం..

### అధికారులపై అన్నదాతల ఆగ్రహం

### యంత్రాలను నిలిపివేసి నిరసన.. ఉద్రిక్తత మధ్య వెనుదిరిగిన అధికారులు



**మంథని ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

తమ భూములకు నష్టపరిహారం చెల్లించకుండా పనులు ఎలా చేపడతారంటూ ముత్తారం మండలంలోని పోతారం గ్రామ రైతులు జాతీయ రహదారి (ఎన్‌హెచ్) అధికారులను నిలదీశారు. శనివారం పనులు ప్రారంభించేందుకు యంత్రాలు, వాహనాలతో వచ్చిన అధికారులను రైతులు అడ్డుకోవడంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

గత మూడు సంవత్సరాలుగా రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన తాము పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, అధికారులు కనికరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "మా భూములు తీసుకుని మూడేళ్లవుతున్నా పైసా ఇవ్వలేదు.. ఇప్పుడు పరిహారం ఊసే లేకుండా పనులు ఎలా మొదలుపెడతారు?" అంటూ అధికారులను నిలదీశారు. పలుమార్లు విన్నవించినా స్పందన లేకపోవడంతోనే తాము పనులను అడ్డుకోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.రైతుల ఆందోళన తీవ్రమవ్వడంతో పరిస్థితిని గమనించిన అధికారులు, చేసేదేమీ లేక యంత్రాలతో సహా అక్కడి నుండి వెనుదిరిగారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, తమకు రావలసిన నష్టపరిహారాన్ని తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని పోతారం రైతులు హెచ్చరించారు.

# స్వీయ గణనకు శ్రీకారం

### 2027 జనగణనకు నడిగూడెం

### మండలంలో సన్నాహాలు పూర్తి







**నడిగూడెం, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

2027 జనాభా గణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి కీలక సూచనలు వెలువడ్డాయి. 23-04-2026న నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో సూర్యాపేట గౌరవ జిల్లా కలెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ 26-04-2026 నుండి 10-05-2026 వరకు చేపట్టబడుతుంది.జిల్లాలోని అన్ని శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు స్వీయ గణన ద్వారా తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన అనేది ప్రతి వ్యక్తి తనతో పాటు తన కుటుంబ సభ్యుల వివరాలను కూడా స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే ప్రక్రియ. ఈ నమోదు ప్రక్రియను ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా పూర్తి చేయాలి.ఈ నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నడిగూడెం మండలంలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు 26-04-2026న వ్యక్తిగతంగా స్వీయ గణన పూర్తి చేసి, 2027 జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని తహసీల్దార్ సూరయ్య కోరారు.అలాగే, నడిగూడెంలో జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో తహసీల్దార్ సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ట్రైనర్లు రామదాసు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూసారాన్ని కాపాడుకుంటే అధిక దిగుబడులు సాధ్యం

### కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త

### అరిగెల కిరణ్



**పెన్ పహాడ్, ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ):**

రైతులు భూసారాన్ని కాపాడుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చు అని కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగెల కిరణ్ అన్నారు. మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో శనివారం సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, మట్టి నమూనాలను సేకరించే సరైన విధానంపై రైతులకు వివరించారు. ప్రతి రైతు తమ భూమి భూసారాన్ని తెలుసుకుని, దానికి అనుగుణంగా ఎరువులు వాడితే అనవసర ఖర్చులు తగ్గుతాయని, భూసార పరీక్షల ద్వారా భూమిలోని పోషకాల పరిమాణం మాత్రమే కాకుండా చౌడు, సున్నం శాతం వంటి ముఖ్య అంశాలను కూడా గుర్తించవచ్చని చెప్పారు. రైతులు తమ పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి కే.వి.కే-గడ్డిపల్లి కి పంపిస్తే భూసార పరీక్షలు నిర్వహించి భూ ఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాల సేకరణ విధానం గురించి తెలుసుకోవడానికి 7893989055 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరి రామారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి డి. గీత రాణి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణి, పెద్దఎత్తున రైతులు తదితరులు

## ఎల్ ఓ సి మంజూరు చేసిన

# రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనగందుల తిరుపతి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైనందున వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి తెలుపగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వం నుండి 1,50,000 రూపాయల విలువగల వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న ఆలయ అభివృద్ధికి..

# భక్తుడి విరాళం: వేములవాడ



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణం లోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి విస్తరణ కార్యక్రమాల కోసం భక్తుడు విరాళం అందజేశారు. హైదరాబాద్ లోని యూసూఫ్ గూడ కు చెందిన దండి శ్రీనివాసరావు- పూజిత దంపతులు రూ .1,00,116 లను ఆలయ అభివృద్ధి నిధికి విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని దేవస్థానం ఏ ఈ ఓ జి. అశోక్ కుమార్ కు అందజేశారు. విరాళం అందించిన భక్తులకు సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందించి ఆశీర్వచనం గావించారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా

# సదస్సును విజయవంతం చేయాలి


### జిల్లా అధ్యక్షులు రాపర్తి రామ నర్సయ్య



**నడిగూడెం, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు రాపర్తి రామ నర్సయ్య ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా రంగ అభివృద్ధికి ఈ సదస్సు కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.డి. జానిమియా, ఉపాధ్యాయులు ఎం.డి. మౌలానా, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**పెన్ పహాడ్, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):**

11 కెవి లైన్లలో మరమ్మతులు అదేవిధంగా తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్న నేపథ్యంలో నేడు పెన్ పహాడ్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పెన్ పహాడ్, మండల కేంద్రం ఫీడర్ కింద ఉన్న గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ శ్రీనివాస్ శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
ఆదివారం
26 ఏప్రిల్ 2026

# దాసరిగూడెంను అభివృద్ధి బాటలో తీసుకెళ్తా

## సర్పంచ్ ఉప్పుల వెంకటరెడ్డి

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని,సి ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర అన్ని రంగాలలో దూసుకుపోతుందని, ప్రభుత్వం ఇటీవల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే పాలన కార్యక్రమాన్ని తీసుకురావడం పట్ల గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం వేదిక అవుతుందని అన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా దాసరి గూడెంలో మొదటి విడతలో 11 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని, ఇల్లు లేని నిరుపేదలకు లబ్ధి చేకూర్చే విధంగా వారికి సొంత ఇంటి కలను నిజం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని, మరొక విడుదల స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్



వేముల వీరేశం సహకారంతో మరికొన్ని ఇండ్లు తీసుకువస్తానని, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడంతో, గ్రామ ప్రజలకు అనునిత్యం సేవ చేయడమే లక్ష్యమన్నారు. దాదాపు 20 లక్షల రూపాయలతో గ్రామంలో నూతన సిసి రోడ్లు వేయడం జరిగిందని, త్రాగునీరు సరఫరా లో ఎటువంటి సమస్యలు లేకుండా జాగ్రత్త పడుతున్నమన్నారు, అర్హులైన వారికి రేషన్ కార్డులు, అందజేయడం జరిగిందని, ప్రభుత్వ ఇటీవల ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా ఐదు లక్షల తో ప్రజలు ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందని, దాసరిగుడం అభివృద్ధికి అన్ని రకాల ప్రణాళికలు ప్రజలతో కలిసి సిద్ధం చేయడం జరిగిందని గ్రామ అభివృద్ధిలో, వార్డు సభ్యులు ఉపసర్పంచ్ సహకారం ఉందని, రాబోయే రోజుల్లో నార్కెట్పల్లి మండలంలోనే దాసరిగూడెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ ఉప్పుల వెంకటరెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ ద్వారా తెలియజేశారు.

# నీటి సమస్య తీర్చేందుకు"పైప్ లైన్"ఏర్పాటు

## ఇస్నాపూర్ 17వ వార్డు కౌన్సిలర్ కు ప్రశంసలు.

## ప్రజా సేవే లక్ష్యం, 17 వ వార్డు కౌన్సిలర్"వెంకటేష్ నాయక్".

పటాన్చెరు, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):

ఎండలు మండిపోతున్న వేళ ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారు. మరోపక్క మిషన్ భగీరథ నీరందక కాలనీల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొని ఉంది. ముఖ్యంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి 17వ వార్డులో ఈ సమస్య మరి తీవ్రంగా ఉంది. ఈ తీవ్ర నీటి ఎద్దడి సమస్యపై దృష్టి సారించిన ఇస్నాపూర్ మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్ నాయక్ ఆ వార్డు కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య తీర్చడానికి నడుం బిగించాడు. నిటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం తో ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదు అని గ్రహించి, మంచినీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం దిశగా 17వ వార్డులో నీటి సరఫరా లైన్ ను ఏర్పాటుచేసి 17 వ వార్డు ప్రజల ప్రశంసలు పొందాడు. ఈ సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి 17వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ 17వ వార్డులో నెలకొన్న తీవ్ర మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసమై ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా కాలనీల్లో రోడ్ల దుస్థితి, మురుగునీటి వ్యవస్థ లో లోపాలపై సంబంధిత అధికారులతో విశ్లేషణలు జరిగి 17 వ వార్డులో నెలకొని ఉన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం పరిష్కరించే దిశగా సాగుతున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వీది దీపాల ఏర్పాటుతో పాటు ఎర్రకుంట






బ్యాక్ వాటర్ సమస్యపై దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. తరచూ 17 వ వార్డు పెద్దలు, యువతతో సమావేశాలు ఏర్పాటు చేసి వార్డు అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ నుండి 17వ వార్డు కు ప్రత్యేక నిధులు సాధించి తమ వార్డును ఉత్తమ వార్డుగా నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ మంచినీటి సరఫరా లైన్ ఏర్పాటు సందర్భంగా ఆయనతోపాటు 17వ వార్డు యువత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో ఎం.కిషోర్‌కు పీహెచ్.డీ

పటాన్చెరు, ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ ):

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎం. కిషోర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పెరోవ్ స్కైట్ సౌర సెల్స్ కోసం బెంజోళి1,2-ఎ:4,5-ఎ'రిడైథయోఫేన్ ఆధారిత నూతన రంధ్ర వాహక పదార్థాలు: సంశ్లేషణ, వర్గీకరణ, అనువర్తనాల'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.పునరుత్పాదక శక్తి రంగంలో అభివృద్ధి చెందుతున్న, ఆశాజనకమైన సాంకేతికత అయిన పెరోవ్ స్కైట్ సోలార్ సెల్స్ కోసం అధునాతన రంధ్ర వాహక పదార్థాల (ఎచ్టీఎం) రూపకల్పన, అభివృద్ధిపై ఈ పరిశోధన కేంద్రీకృతమైందని తెలియజేశారు. నవీనమైన బెంజెళి1,2-ఎ:4,5-ఎఃరిడైథయోఫేన్ ఆధారిత సేంద్రియ పదార్థాలను సంశ్లేషించడం ద్వారా, సౌర సెల్స్ పనితీరులో సామర్థ్యం, స్థిరత్వానికి సంబంధించిన కీలక



సవాళ్లను ఆయన పరిష్కరించారన్నారు. కొత్తగా అభివృద్ధి చేసిన రంధ్ర వాహక పదార్థాలు అద్భుతమైన ఉష్ణ స్థిరత్వాన్ని సమర్థవంతమైన ఆవేశ రవాణాను, అనుకూలమైన శక్తి అమరికను ప్రదర్శిస్తాయని ఈ అధ్యయనం నిరూపించినట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఈ పదార్థాలను వినియోగించుకున్న డోపెంట్-రహిత పెరోవ్ స్కైట్ సౌర సెల్స్, మెరుగైన కార్యాచరణ స్థిరత్వంతో పాటు, 21.14 శాతం వరకు విద్యుత్ మార్పిడి సామర్థ్యాన్ని సాధించాయని తెలిపారు. తక్కువ ఖర్చుతో కూడిన, అధిక పనితీరు గల సౌర సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో, సుస్థిర ఇంధన పరిష్కారాలకు దోహదపడటంలో, వినూత్న అణు రూపకల్పన యొక్క సామర్థ్యాన్ని ఈ పరిశోధన నొక్కి చెప్పిందన్నారు.డాక్టర్ కిషోర్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన

- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు.
- పేదలు సొంతింటిలో ఆత్మగౌరవం తో బతకాలి.
- అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ.





సంగారెడ్డి, ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ):

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం నాడు ఆందోల్ నియోజకవర్గ పర్యటన చేశారు. ఈ పర్యటన లో భాగంగా రేగోడు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు అందోల్ మహేష్ కుటుంబ సభ్యులతో కలసి గృహ ప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదలు సొంతింటిలో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ వారికి సొంత ఇంటి కల ను నెరవేరుస్తున్నామన్నారు. ఇల్లు లేని పేదలందరికీ దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లుగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మున్నూరు కిషన్, డాక్టర్స్ సెల్ చైర్మన్ డా.రాజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబర్ రావు, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంగమేశ్వర్, సర్పంచ్ పర్వీన్ చోటు మియా, పిర్యా నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద ఇంటి నిర్మాణానికి సిమెంటు అందజేత

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో మార్చ రమేష్ తండ్రి అడివయ్యా కి ఫినిషింగ్ కొరకు రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ అన్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్న కి



ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్, 4వార్డ్ ఇటమోని వెంకటేష్ యాదవ్,11వార్డ్ తుమ్మ నరసింహ, పోతుగంటి కుమార్, రవికుమార్, పద్మ విఠల్, కటుమల మధు, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వల్లాపురంలో కూరగాయల సంత ప్రారంభం






నడిగూడెం, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో నూతనంగా కూరగాయల సంతను గ్రామ సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పెద్దలు, మాజీ జెడ్పిటిసి కిన్నెర నాగయ్య, ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి సహకారంతో ఈ సంతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సంత ద్వారా గ్రామ ప్రజలకు తాజా కూరగాయలు సులభంగా అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. సంత ఏర్పాటు పట్ల కూరగాయల వ్యాపారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ సంతను మరింత అభివృద్ధి చేసి, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో సంతకు తరలి వచ్చి తాజా కూరగాయలను కొనుగోలు చేస్తున్నారని, తమ సరుకులు మంచి ధరలకు అమ్ముడవుతున్నాయని వ్యాపారులు తెలిపారు. ఈ సంత ఏర్పాటుతో కూరగాయల రైతులు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు.


# మాజీ సర్పంచ్ బొబ్బిలి మహేందర్ రెడ్డికి ఘన నివాళి



నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ

రాములబండ మాజీ సర్పంచ్ కీ. శే.బొబ్బిలి మహేందర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని, రాములబండ సర్పంచ్ చామకూరి శంకర్, మాజీ ఎంపీటీసీ చిలుకరాజు బిక్షం మరియు గ్రామ ప్రజలు మహేందర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహేందర్ రెడ్డి గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను అగ్నిప్రమాదం




పెన్ పహాడ్, ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలో శనివారం పెను అగ్నిప్రమాదం గ్రామ సర్పంచ్ వగ్గు రవి చొరవతో తృటిలో తప్పింది. సర్పంచ్ తెలిపిన వివరాల ప్రకారం ముత్యాలమ్మ చెరువు కట్టమీద గుర్తుతెలియని వ్యక్తులు చెత్తకు నిప్పు పెట్టడంతో మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడుతున్నాయన్న విషయం తెలిసి సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే అగ్నిమాపక కేంద్రానికి చరవాణి ద్వారా సమాచారం తెలిపానన్నారు. తక్షణమే స్పందించిన లీడింగ్ ఫైర్ ఫైటర్ డి.శంకర్ నాయక్ నేతృత్వంలోని బృందం సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. మంటలు పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చేంతవరకు సర్పంచ్ రవి స్వయంగా పర్యవేక్షించారు. జే ఎల్ యం గోపి విద్యుత్ సరఫరాను నిలిపివేసి సమయస్ఫూర్తిని ప్రదర్శించారు. ఎఫ్ఎఫ్ టి సిహెచ్. నవీన్, ఫైర్ మెన్లు ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు మైనార్టీ నాయకుల ఘన స్వాగతం



నడిగూడెం, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):

సామాజిక పోరాట యోధుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు నడిగూడెం మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సిరిపురంలో నిర్వహించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా నడిగూడెం వద్ద ఆగిన ఆయనకు స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, షేక్ నజీరుద్దీన్, ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు

# సుప్రీం కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి..

- పాఠశాలను కూల్చిన దోషులను కఠినంగా శిక్షించాలి
- ప్రహరీ నిర్మాణంలో నెరవేరని కలెక్టర్ హామీ!
- ఈ కుట్రలో ఎవరి హస్తం ఉంది...
- జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కమిటీ డిమాండ్

పటాన్ చెరు, ఏప్రిల్ 25, (ప్రజా ప్రతిభ):



సుప్రీం కోర్టు స్పష్టమైన ఆంక్షలు విధించినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలను కూల్చివేసిన ఘటనపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దోషులను గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ తీర్మానించింది. జడ్పీహెచ్ఎస్ పాఠశాల భవనాన్ని కూల్చివేసిన కుట్రలో ఎవరి హస్తం ఉందో... పట్టణ ప్రజలకు స్పష్టంగా తెలుసునని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. స్థానిక పంచముఖ హనుమాన్ మందిరంలో శనివారం జిల్లా పరిషత్ పాఠశాల పరిరక్షణ కోసం పూర్వ విద్యార్థులు, విద్యాభిమానులు సమావేశమై... ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కమిటీగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ఆస్తులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.

**సమావేశం ప్రధాన డిమాండ్లు....**


1. దోషులపై చర్యలు: సుప్రీం కోర్టు స్టే ఆర్డర్ అమలులో ఉండగా, చట్టాన్ని ధిక్కరించి పాఠశాల భవనాన్ని కూల్చివేసిన వారిని వెంటనే గుర్తించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. 2. కాంపౌండ్ వాల్ పునర్నిర్మాణం: గతంలో సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం అప్పటి జిల్లా కలెక్టర్ నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను, అవే ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే పునర్నిర్మించాలి. 3. బందోబస్తు గేట్ల ఏర్పాటు: పాఠశాల ప్రాంగణ రక్షణ కోసం గతంలో ఉన్న మాదిరిగానే రెండు పటిష్టమైన బందోబస్తు గేట్లను ఏర్పాటు చేయాలి.
4. స్థల రక్షణ: విలువైన పాఠశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా సంబంధిత అధికారులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఈ సందర్భంగా పటాన్‌చెరు స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..... విద్యాలయాల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కోర్టు తీర్పులను గౌరవించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి పాఠశాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విడతలవారీగా సుదీర్ఘ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులే కాకుండా ఇప్పటికే పార్టీలకతీతంగా కదిలి వస్తున్న వారందరి మద్దతు స్వీకరిస్తున్నామని, స్థానికంగా మౌనంగా ఉన్న కొందరు వివిధ పార్టీల నేతల మౌనం పై కూడా కార్యచరణను తీసుకోబోతున్నట్లు ప్రకటించారు. త్వరలో వారిని సంప్రదించి వారి మద్దతు కూడా కూడగడతామని పేర్కొన్నారు. ఏది ఏమైనా పాఠశాల స్థల పరిరక్షణతో పాటు అక్కడ అత్యాధునిక పాఠశాల భవన నిర్మాణానికి సుదీర్ఘ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆర్వీఎస్ రవి, బెజగం శ్రీనివాస్, వి.రమేష్, బైండ్ల కుమార్, నడిపి ఆనంద్ రెడ్డి, అడ్వకేట్లు నర్సింలు, విజయ్ కుమార్, కొండ మనోహర్, రామ్మోహన్, పూర్వ విద్యార్థులు ఆర్.జగదీశ్వర్, బిట్టు, కొండా లక్ష్మణ్, త్యార్ల విరూపాక్ష, రామరాజు శ్రీనివాస్ ,ప్రసాద్, నర్ర వీరస్వామి, పాల రవి, రాములు, వై.అశోక్ కుమార్, ఆర్.లక్ష్మి, జి.గోవిందరెడ్డి, కమిటీ ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ పట్ల జాగ్రత్త!!

## మండుతున్న ఎండలు ఎండుతున్న గొంతులు!!

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)

రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి! వడదెబ్బ బారిన పడకుండా మిమ్మల్ని, మీ కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఈ 9 జాగ్రత్తలు తప్పక పాటించండి! వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఈ "హీట్‌వేవ్" నుండి మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి మన జీవనశైలిలో ఈ చిన్న చిన్న మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం:హైడ్రేటెడ్ గా ఉండండి ( దాహం వేయకపోయినా తరచుగా నీళ్లు తాగుతూ ఉండండి. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ నిమ్మకాయ నీళ్లు ఎక్కువగా తీసుకుంటూ బాడీలో డీహైడ్రేషన్ రాకుండా చూసుకోండి.ఎండలోకి నేరుగా వెళ్లకండి బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా గొడుగు, టోపీ లేదా సన్ గ్లాసెస్ వాడండి. తలకు ఎండ తగలకుండా రుమాలు కట్టుకోవడం ఉత్తమం.తేలికపాటి దుస్తులు లేత రంగులో ఉండే వదులైన కాటన్ బట్టలు మాత్రమే వేసుకోండి. ఇవి గాలి ఆడేలా చేసి శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.ఇంట్లోనే ఉండండి మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకండి. చల్లటి, నీడ ఉన్న ప్రదేశాల్లోనే ఉండండి.తాజా పండ్లు తినండి పుచ్చకాయ, కర్బూజా, కీరదోస లాంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు ఎక్కువగా తినండి. వేడి చేసే ఆయిల్ ఫుడ్స్, మసాలాలు, జంక్ ఫుడ్స్ కి వీలైనంత దూరంగా ఉండండి.భారీ పనులు వద్దు ఎండలో కష్టపడి చేసే పనులు, కఠినమైన వ్యాయామాలు ఈ కాలంలో కాస్త తగ్గించండి. మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకోండి.సన్‌స్క్రీన్ వాడండి బయటకు ఎండలోకి వెళ్లే ముందు చర్మానికి సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోండి. ఇది చర్మం కమిలిపోకుండా పాడు కాకుండా కాపాడుతుంది.ఇతరులకు సాయం చేయండిఎండల వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు త్వరగా నీరసపడిపోతారు, వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి. అలాగే దయచేసి మూగజీవాలకు (పక్షులకు, కుక్కలకు) మీ ఇంటి ఆవరణలో కొద్దిగా నీళ్లు పెట్టండి.లక్షణాలు గమనించండి విపరీతమైన తలనొప్పి, కళ్లు తిరగడం, వాంతులు, విపరీతమైన అలసట లాంటి వడదెబ్బ (గుండెపోటు) లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్ ని సంప్రదించండి.ఈ మండువేసవిలో ఈ అమూల్యమైన సమాచారం ఎవరికో ఒకరికి కచ్చితంగా మేలు చేస్తుంది.




## వనపర్తి డిఎస్పీ బదిలీ
# వనపర్తి నూతన డిఎస్పీగా గిరిబాబు

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)

వనపర్తి పోలీస్ సబ్ డివిజన్ అధికారి డిఎస్పి వెంకటేశ్వరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వనపర్తి డిఎస్పీగా గిరిబాబు నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలోని కార్యాలయం ఒక ప్రక్కన విడుదల చేసింది. వనపర్తి డీఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరిస్తున్న గిరిబాబు గతంలో కొల్లాపూర్ ఎస్సైగా పనిచేశారు, ఆ తర్వాత కొత్తకోట, అచ్చంపేట మహబూబ్నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేశారు. ఆ తర్వాత కొంతకాలం తెలంగాణ డీజీపీ కార్యాలయంలో వెయిటింగ్ లో ఉన్న గిరిబాబు కల్వకుర్తి డిఎస్పీగా ప్రమోషన్ పొందుతూ అక్కడ డిఎస్పీగా పని చేశారు. చివరకు వనపర్తి డిఎస్పీగా ఆయన నియమితులయ్యారు. గతంలో ఈ ప్రాంతంలో పని చేసిన అనుభవం కలిగిన గిరిబాబును వనపర్తి డీఎస్పీగా నియమిస్తూ తెలంగాణ పోలీస్ ఉన్నత అధికారులు డిజిపి స్థాయి అధికారులు ఆయనను నియమించినట్లు తెలుస్తుంది. వనపర్తి కొత్త డిఎస్పీగా బాధ్యతలు త్వరలో చేపడుతున్నట్లు సమాచారం. ఇక్కడ పనిచేస్తున్న డిఎస్పి వెంకటేశ్వరరావు హైదరాబాదులోని డిజిపి కార్యాలయానికి బదిలీ అయినట్లు తెలుస్తుంది. మొత్తం మీద పోలీసు శాఖల్లో బదిలీల విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యే ప్రమేయం ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అనేకమంది ఎస్సైలు సీఐలు, జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోస్టింగుల కోసం ఎదురు చూస్తున్నట్టు సమాచారం ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులమ్మ గద్వాల, మహబూబ్ నగర్, జిల్లాలో డిపిఓ కార్యాలయాల్లో పోస్టింగ్ ల కోసం పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్న పోలీస్ స్థాయి అధికారులకు ఎందుకు పోస్టింగులు ఇవ్వడం లేదని ప్రశ్నలు వస్తున్నాయి. కేవలం రాజకీయ కోణంలో అధికార కాంగ్రెస్ పార్టీ పోలీసు శాఖ పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నలు వస్తున్నాయి. ఏ ప్రభుత్వంలో లేని బదిలీలు పోలీసు శాఖలో ఉన్నాయని ఏ ప్రభుత్వం శాశ్వతం కాదు అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని కొంతమంది పోలీసులు మనసులో మౌనంగా ఉంటూ విధులు బాధ్యతలు చేపట్టి కాలం గడుపుతున్నట్లు తెలుస్తుంది.



# ఉపాధి పనులను పరిశీలించిన డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్యా

మద్దూరు ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ/జాకబ్,

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య మండలంలోని సలాకపూర్ లోని ఫీడర్ ఛానెల్ ఉమర్మములలో చెరువు మట్టి తీయుట పరిశీలించి అన్ని గ్రామాలలో ఎక్కువ మంది వెజ్ సీకెర్స్ తో పనులు చేయించాలన్నారు. ఎండ ఎక్కువ ఉన్నందున నీడ తప్పనిసరిగా కల్పించాలన్నారు.ఎంపీడీఓ రామ్ మోహన్,ఏ పి ఓ మంజుల సర్పంచ్ లు పంచాయతీ సెక్రటరీ లు టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాలొన్నారు.



## ప్రమాదవశాత్తు కాలు జారిపడి వ్యక్తి మృతి

తలకొండపల్లి ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ



తలకొండపల్లి ఎస్సై కె.శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం చంద్రదాన గ్రామానికి చెందిన మైసగల్ల యాదయ్య(56) అను వ్యక్తి ఆరోగ్యం బాలేక ఇంటి దగ్గరనే ఉంటున్నాడు. తేదీ 22-4-2026 నాడు మధ్యాహ్నం ఇంటిదగ్గర మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోగా ముక్కుకు మరియు దవడకు బలమైన రక్త గాయం కావడంతో వెంటనే 108 అంబులెన్స్ లో కల్వకుర్తి హాస్పిటల్ తీసుకొని వెళ్లగా అక్కడ వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స గురించి నాగర్ కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ చేసినారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి 10:50 గంటల సమయంలో మరణించినాడు. మృతుడు తమ్ముడు కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## జూలపల్లి గ్రామంలో రేషన్ షాప్ సీజ్




తలకొండపల్లి ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామం లోఏళ్ల తరబడి జరుగుతున్న అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసిన గ్రామస్తులు. రేషన్ డీలర్‌షిప్‌ను రద్దు చేసి, స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరుతున్న గ్రామస్థులుగురువారం రోజు ఆర్ ఐ శ్రవణ్ కుమార్, జీపీవో నర్సింహా 21.50 క్వింటల రేషన్ బియ్యం పట్టుకొని డీలర్ వసంత పై 6ఏ కేసు నమోదు చేసి రేషన్ షాప్ ని సీజ్ చేయడం జరిగిందిగ్రామస్తుల ఆనందం: చాలా కాలంగా జరుగుతున్న ఈ అక్రమ రవాణాకు చెక్ పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారుముఖ్య డిమాండ్: సదరు రేషన్ డీలర్ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని, ఆ స్థానంలో గ్రామంలోని నిరుద్యోగ యువతకు రేషన్ డీలర్‌షిప్ ఇచ్చి ఉపాధి కల్పించాలని , గ్రామస్తులు అధికారులను కోరారు

## వేసవి సెలవుల్లో పిల్లలను
# తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలి

మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసిఫ్




మద్దూరు ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ/జాకబ్,

రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో పిల్లలకు పాఠశాల సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసిఫ్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవుల కారణంగా పిల్లలను చెరువులు, బావుల వద్దకు ఈతకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం అన్ని గ్రామాల్లోని చెరువుల్లో పూడికతీత పనులు చేయడంతో లోతుగా ఉండి నిండుగా నీరు ఉండడంతో స్నేహితులతో కలసి సరదాగా ఈతకు వెళ్ళి ప్రమాదాలు తెచ్చుకున్నారని అందుకోసమే గత కొన్ని రోజుల క్రితం లోతుగా ఉన్న చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు.అదే విధంగా సెల్ ఫోన్లకు దూరంగా ఉంచుతూ సాంస్కృతిక కార్యక్రమాలు,మెదడుకు మేత, గణితం పజిల్స్, ఆచార సంప్రదాయాల గురించి వివరించాలన్నారు. క్రీడల్లో ఆసక్తి చూపించే విధంగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలన్నారు.

## శిబ్బీతండా అంగన్వాడి
# కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

మద్దూరు ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని శిబ్బి తాండాలోనీ అంగన్వాడి కేంద్రంలో శనివారం పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం అంతా అంగన్వాడి కేంద్రంలో పిల్లలు నేర్చుకున్న విద్యకు ధృవీకరణ పత్రాలు టిచర్ శారద అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ లలిత శ్రీనివాస్, తల్లులు,గర్భిణీలు, పిల్లలు,బాలింతలు పాల్గొన్నారు.



## జాలపల్లిలో పేకాటరాయుళ్ల అరెస్ట్...కేసు నమోదు

### ఎస్సై మహమ్మద్ ఆసీఫ్

**మద్దూరు ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని జాలపల్లి గ్రామ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా 8 మంది మూడు ముక్కలట ఆడుతూన్నారని పట్టుకొనే ప్రయత్నం చేయగా 4 గురు వ్యక్తులు పారిపోగా 4 గురుని కస్టడీలోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు.పారిపోయిన 4 గురు వ్యక్తుల కోసం గాలింపు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమ పేకాటకు దూరంగా ఉండాలని లేని పక్షంలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఆలయ అభివృద్ధికి సర్పంచ్ బోడా బాలు నాయక్ విరాళం



**టేకులపల్లి, ఏప్రిల్ 25( ప్రజా ప్రతిభ ):**

టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా టేకులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడా బాలు నాయక్ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.25 వేలు ఆలయ కమిటీకి అందజేశారు. సర్పంచ్ బోడ బాలు నాయక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు గుడి బాగోగులకు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బిక్షమయ్య,నోముల భాస్కరాచారి, శ్రీనివాస్ చారి, జనార్ధన చారి, రాధాకృష్ణ యాదాచారి, శ్రీనివాస్ చారి, వార్డ్ మెంబర్ కిరణ్, నదీమ్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



**అశ్వాపురం-ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ).**

అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లె పిఏసిస్ మరియు గొంది గూడెం పిఏసిఎస్ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను భద్రాచలం సబ్ కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. అలాగే పిపిసి ఇన్చార్జ్‌లకు సరైన రిజిస్టర్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఇంకా రైతులకు సమయానుకూలంగా సమాచారం అందించాలి, ఎఫ్ఏక్యూ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి, తాగునీటి సౌకర్యం కల్పించాలి అని సూచించారు. అదనంగా, ప్రతి పిపిసి కేంద్రంలో తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏర్పాటు చేయాలని తహసీల్దార్కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు సూర్య ప్రకాష్, సివిల్ సప్లై డ్యూటీ శివకుమార్, వ్యవసాయ అధికారులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్ సహాయంతో మంచినీటిని పంపిణీ చేస్తున్న సర్పంచ్

### ఇంటింటికి మంచి నీరు పంపిణీ



**అశ్వాపురం-ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ).**

మండల కేంద్రంలోని కట్టంవారి గూడెంలో వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి రావడంతో, ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతో సర్పంచ్ ఏనిక ఉషారాణి వాటర్ ట్యాంకర్ సహాయంతో ఇంటింటికి మంచి నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏనిక ఉషారాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తప్పక వాటిని తీరుస్తానని అన్నారు. తమ సమస్యను గుర్తించి సర్పంచ్ ఇంకా ఉషారాణి వాటర్ ట్యాంకర్ సహాయంతో మంచినీటి పంపిణీ చేసినందుకు ప్రజలు గ్రామ సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రెబర్తిలో కపీశ్వర ఉచిత పవర్ ట్రాక్ ట్రాక్టర్ సర్వీస్ క్యాంప్

### డీజీ పవర్ ట్రాక్ నూతన ట్రాక్టర్ ను ప్రారంభించిన సర్పంచ్





**మద్దూరు ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని రేబర్తి గ్రామంలో శనివారం కపీశ్వర చేర్యాల పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూమ్ ఆధ్వర్యంలో 60 ట్రాక్టర్లకు గేర్ ఆయిల్, మైనర్ మర్మత్తులు చేసినట్లు చేర్యాల షోరూమ్ డీలర్స్ సతీష్ రెడ్డి, ఎన్. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా డీజీ నూతన పవర్ ట్రాక్ ట్రాక్టర్ ను గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ బియ్య రమేష్, మాజీ ఎంపీటిసి బచ్చల శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా డీలర్లు సతీష్,శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ కొండపాక,నంగునూరు,దూలిమిట్ట, మండలాల్లో ప్రతి నెల ఉచిత సర్వీస్ క్యాంపులు నిర్వహించడంలో పవర్ ట్రాక్ ముందంజలో ఉందని గ్రామ సర్పంచ్ రైతులు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రస్తుత మార్కెట్ రంగంలో రైతులకు వెన్నుదన్నుగా నిలిచి అధిక దిగుబడులకు పవర్ ట్రాక్ ట్రాక్టర్ ఎంతో దోహద పడుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని అన్ని గ్రామాల ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచ్ నిరాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ బియ్య రమేష్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, రైతు భాస్కర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్మార్ట్ క్యాంప్ ఈ టి ఎం రాకేశ్, సెల్స్ పర్సన్ మహేష్,మద్దూరు మండల సెల్స్ పర్సన్ ఎగ్జిక్యూటివ్ విజయ్ కుమార్, మెకానిక్ బృందం నరేశ్, అనిల్,శేఖర్,అరవింద్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మారెల్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న పాయం వెంకటేశ్వర్లు

### ఖరీఫ్ సీజన్ నాటికి మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి

**అశ్వాపురం-ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ).**



అశ్వాపురం మండలంలోసీతారామ ప్రాజెక్టు కెనాల్ కు అనుబంధంగా నిర్మిస్తున్న, మండలానికి జీవనాడి అయిన మారేళ్ళపాడు ఎత్తిపోతల పథకం పనులు ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. బీ జీ కొత్తూరులో సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ సమీపంలో మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ఎమ్మెల్యే పాయం పరిశీలించి,అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఎండాకాలం అనువైన సమయం కావడంతో పగలు రాత్రి పనులు వేగవంతం చేసి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మే ఫస్ట్ తారీకు నుంచి ప్రతిరోజు జరిగిన పనులకు సంబంధించిఅ నివేదిక తనకు ఇవ్వాలని, పనుల్లో నిర్లక్ష్యం , అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఫోన్లో సీ ఈ తో ఎమ్మెల్యే మాట్లాడిన సీతారాం ప్రాజెక్ట్ లో ఎంతో కీలకమైన మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ప్రత్యేక దృష్టితో పనులు వేగవంతం చేసి ఈ సీజన్ లో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య , సర్పంచులు సబ్కా పిచ్చయ్య, ఎనిక ఉషారాణి, మచ్చ నరసింహారావు, కోర్సా కృష్ణ , తెల్లం నాగమణి, అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ విగ్రహాల చుట్టూ ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలి

### రాజకీయ పార్టీల తోరణాలు కట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

### ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ):**

మహనీయుడు త్యాగధనుడు భారత రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల చుట్టూ ఉన్నటువంటి ఫ్లెక్సీలను కోర్టింగులను రాజకీయ పార్టీ తోరణాలను తీసివేసి అది మహనీయుల ప్రాంగణంగా పరిరక్షించాలని భవిష్యత్తులో అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో శనివారం కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కు తన ఛాంబర్ లో వినతిపత్రం అందజేసి సంఘం తరపున సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ పాత విగ్రహం పక్కన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ స్థలానికి శంకుస్థాపన జరిగిన సందర్భంగా ఆ స్థలమంతటిని మహనీయుల ప్రాంగణం అని అభివర్ణించి దాని చుట్టూ ఫెన్సింగ్ వేసి గ్రీనరీని పెంచాలని సూచించారు. అక్కడ పెట్టిన ఫ్లెక్సీ ఓర్డింగ్స్ను బోర్డ్స్ ను మొత్తంగా తీసివేయాలన్నారు. సర్కిల్లో గల అంబేద్కర్ కాంస్య విగ్రహం చుట్టూతా ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టకుండా ఎటువంటి రాజకీయ పార్టీల తోరణాలు కట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తోరణాలు కట్టకుండా తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సర్కిల్లో విగ్రహం పైన లైటింగ్ ను పెట్టి తిరిగి కలర్స్ తో వాటర్ ఫౌంటెన్ ను పునరుద్ధరించాలని కోరారు. అక్కడ ఒక బోర్డును పాతి ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి రూపాయలు ఐదువేలు జరిమానా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును పెడతామని హెచ్చరిస్తూ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు తగినంత నిధులను కేటాయించి ప్రజాస్వామిక పద్ధతిలో తగిన నియమ నిబంధనలతో దానిని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుబ్బారపు మధుసూదన్ చిన్ని, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంతోటి పాల్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా రమేష్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్, పృధ్వి, దివాకర్, రాకేష్ తదితరులు ఉన్నారు.








## సిపిఐ తన విశ్వసనీయతను కోల్పోతున్నది

### సర్పంచ్ పృథ్వీ.

**వలిగొండ ఏప్రిల్ 25 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో మార్కెట్ ఇన్చార్జిల మధ్య ఘర్షణలు తలెత్తి కొనుగోలు ప్రక్రియలో అలసత్వం వహిస్తున్నారనడం పచ్చి అబద్ధం ఇది సిపిఐ యొక్క విశ్వసనీయతకు దిగజారుడు తనానికి నిదర్శనం అని గ్రామ సర్పంచ్ సలిగంజి పృథ్వి అన్నారు. గ్రామంలో సిపిఐ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణ చేయడం సరియైన విధానం కాదని ఇలాంటి ఆరోపణలు మరోసారి చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామని వడ్ల కొనుగోలు ప్రక్రియ రేపటి నుండి ప్రారంభమవుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ

**నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 25( ప్రజా ప్రతిభ)**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని వినాయక్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి రాజశ్రీ జండా ఉపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో వీధుల గుండా ర్యాలీలో దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రై డే, చిన్న ప్రాణులు పెద్ద ప్రమాదం, మనందరి పంతం మలేరియా అంతం, దోమలు పుట్టొద్దు దోమలు కుట్టొద్దు, నీటి నిల్వలను తొలగించండి, దోమతెరలను వాడండి, మన ఆరోగ్యం మన చేతుల్లో లాంటి అవగాహన కలిగించే నినాదాలు చేస్తూ తిరిగి పట్టణ ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొనీ అక్కడ అవగాహన కలిగించారు.. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మలేరియా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తారీకు రోజున నిర్వహించుకుంటామని, ప్రజలందరూ దోమల నివారణలో భాగస్వాములు కావాలన్నారు, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం "మలేరియా ను అంతం చేసే దిశగా కృషి, ఇప్పుడు మనం చేయగలశీ, ఇప్పుడు మనం తప్పక చేయాలి" అనే నినాదంతో సంవత్సరం పొడుగునా మలేరియా నివారణ చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి ఒక్కరూ ఇల్లు, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వీధుల్లో ఉండే మున్సిపల్, గ్రామపంచాయతీ త్రాగునీటి నల్లాలకి ఆన్ ఆఫ్ టూటీలను నిర్మించుకోవాలని ఇంటి చుట్టుపక్కల ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ కిటికీలకు, డోర్లకు దోమతెరలను వాడాలని, జిల్లాలో గత ఐదు సంవత్సరాల నుండి మలేరియా వ్యాధి నమోదు కాలేదని కానీ దోమల ద్వారా వ్యాపించే ఇతర వ్యాధులు నమోదు అవుతున్నాయని డెంగీ లాంటి వాటిని కూడా నమోదు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు ఆశాలు గృహ సందర్శనలో జ్వర సర్వేను నిర్వహించి రక్తపూతలను పకడ్బందీగా సేకరించాలన్నారు. దోమల




ద్వారా వ్యాపించే వ్యాధులు ఒకవేళ నమోదవుతే ఆ ఇంట్లో ఇంటి చుట్టుపక్కన నివసించే 100 ఇండ్ల వరకు యాంటీ లార్వెల్ స్ప్రే, కాంటాక్ట్ రక్త పూతల సేకరణ జరపాలని, ఫ్రైడే డ్రైడే నీ పకడ్బందీగా నిర్వహించాలని, పంచాయతీరాజ్, మునిసిపల్ ,మిగతా శాఖల సమన్వయశీతో కార్యక్రమాలు చేపట్టాలని ఇంటి చుట్టూ పాత టైర్లు, పగిలిన కుశీడలు, కుండీలు, ప్లాస్టిక్ గ్లాసులు, కొబ్బరి బొండాలు ,కొబ్బరి చిప్ప ల్లో మొదలగు వాటిల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సికందర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలత, ఏ ఎం ఓ సలీం, డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారులు, హెచ్ ఈ ఓ లు వెంకట్ రవి,గోవర్ధన్, నాగరాజు లింభారెడ్డి, రవి చందర్, పి హెచ్ ఎన్ సుకన్య, కిషన్, అశోక్ మధుసూదన్ శాంత కుమారి , పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

## పనుల్లో నాణ్యత తో పాటు వేగం అవసరం..

## ప్రజారోగ్య శాఖ అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య భేటీ...

**నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 25( ప్రజా ప్రతిభ)**

నగరంలో కొనసాగుతున్న యూజీడి, వాటర్ వర్క్స్, ఇంటింటికి నల్లా కనెక్షన్లు తదితర పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు . నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజారోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులో వేగం పెంచాలని సూచించారు. అలాగే ఇంటి నుంచి డ్రైనేజీకి అనుసంధానం చేసే పైప్ లైన్ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పనిచేసే బృందాల సంఖ్యను పెంచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో మొత్తం 91 కిలోమీటర్ల యూజిడి పనులు మంజూరైతే ఇప్పటివరకు సుమారు 30 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మరింత వేగంగా పనులు కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే అమృత్ 2 పథకం కింద 19 వాటర్ ట్యాంక్ లు మంజూరయ్యాయన్నారు. ఇందులో పలు ట్యాంక్ లు ఆయా దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇక అర్సపల్లి సమీపంలోని రామర్తి చెరువు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పనిపై అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల్లో పురోగతి వేగంగా సాధించాలని తెలిపారు.



పలుచోట్ల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, వాటిపై ప్రత్యేకంగా దృష్టి సాధించాలని పేర్కొన్నారు. తొందర్లోనే తాను పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానని అధికారులతో చెప్పారు. సమావేశంలో ప్రజారోగ్య శాఖ డీఈ నగేష్, ఏఈ లు వీణ, శివకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారునికి ఘన సన్మానం...

## సీనియర్ జర్నలిస్ట్‌కు సన్మానించిన దళిత, బిసి, మైనార్టీ నాయకులు...

**నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ జాతీయ రహదారి ప్రక్కనే గల పూలే విగ్రహం వద్ద శనివారం రోజున మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం, బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు బండి నారాయణను దళిత సంక్షేమ సంఘం నాయకులు మల్లూరి రాజారాం, జాంబవ చామర్, మామిడి గంగాధర్, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు, జర్నలిస్టు మామిడి రాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కుమ్మరి దశరథ్, ఎల్.ఐ.సి. వెంకటేష్, మైనార్టీ నాయకులు పాలెం నహీంలు తెలంగాణ ఉద్యమకారులైన, సీనియర్ జర్నలిస్ట్ బండి నారాయణకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం నాయకులు, బీ.సీ. సంక్షేమ సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ, హైదరాబాద్ ఫ్రీ జోన్ కాదురా- హైదరాబాద్ మాదిరా అంటూ మోర్తాడ్ జాతీయరహదారి పక్కనే, దళిత, బిసి, అన్ని వర్గాలకు చెందిన పలువురు నాయకులతో కలిసి 14 రోజులపాటు ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందని, అందులో బండి నారాయణ సైతం ఉద్యమానికి నిరంతరం కొనసాగిస్తూనే అన్ని విధాలుగా సహకరించారని వారన్నారు. అంతేగాకుండా తెలంగాణ మలి విడత ఉద్యమంలో మోర్తాడ్ జాతీయ రహదారి పక్కనే టెంటు వేసుకుని, దళిత, బడుగు, బలహీన, మైనార్టీ, అన్ని పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనకై అందరితో కలిసి ఒకపక్క ఉద్యమం చేస్తూ, మరోపక్క జర్నలిస్టుగా ఉద్యమ వార్తలను అన్ని పత్రికలకు అందిస్తూ ఎంతో సేవ చేశారని, ఆయన జీవితాన్ని ఉద్యమంలో ఎంతో నష్టం పోయినప్పటికీ నిరంతరం ఉద్యమాన్ని కొనసాగించడం జరిగిందని వారన్నారు. జర్నలిస్టుగా, జర్నలిస్టు ఫోటోగ్రాఫర్ గా, ఉద్యమం చేస్తూనే, అన్ని పత్రికలకు ఫోటోలు అందిస్తూ కృషి చేశారని వారన్నారు. పత్రిక జర్నలిస్టుగా 30 ఏళ్ల నుండి పార్టీలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజల సాధక, బాధకాలలోనూ, గ్రామాలలో అభివృద్ధికి, గ్రామాలలోని ప్రజల సమస్యలను, అధికారులకు, నాయకులకు భయపడకుండా ఎంతోమంది నిరుపేదల సమస్యలను వార్త కథనాలు రాస్తూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసే వారిని వారు పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా జర్నలిస్టుగా,తెలంగాణ ఉద్యమం కారునిగా, హైదరాబాద్ ఫ్రీ జోన్ కు వ్యతిరేకంగా ఉద్యమించిన, గ్రామ అభివృద్ధి కమిటీలు, పోలీస్ అధికారులు, వివిధశాఖల అధికారులు, పాలు కుల సంఘాల సభ్యులు బెదిరింపులకు పాల్పడ్డ, తప్పుడు ప్రచారాలు చేసిన అవేమీ



పట్టించుకోకుండా తనదైన శైలిలో వార్తలు వాస్తవాలు వాస్తు అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అండగా నిలిచే ఏకైక జర్నలిస్టుగా పేరుందిన బండి నారాయణ అనే సీనియర్ జర్నలిస్టును ఎవరు గుర్తించిన, గుర్తించక పోయినా, ఇప్పటికీ అదే బాటలో కొనసాగుతుండడం, తెలంగాణ ఉద్యమకారునిగా, హైదరాబాద్ ఫ్రీ జోన్ మీది కాదురా మాదిరా అంటూ వ్యతిరేకంగా మా తోటి ఉద్యమాలు కొనసాగిస్తూనే, తెలంగాణ ఉద్యమంలోనూ తమతో నిరంతరం 14 ఏళ్ల పాటు ఉద్యమంలో తమతో పాటు కృషి చేయడం పట్ల, దీంతో తాము ఆయన చేస్తున్న సేవలను, ఉద్యమాలను గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారులు బండి నారాయణ మాట్లాడుతూ, తనకు నిరుపేదలైన మండల దళిత సంఘాల నాయకులు, బి.సి, సంఘాల నాయకులు సన్మానించడం పట్ల మరింత బాధ్యతను పెంచారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల మేరకు, ఎవరు ఎన్ని అపార్థాలు చేసిన, ఎన్ని శాఖల అధికారులు వేధించిన, బెదిరించిన, ఒకవేళ కేసులు సైతం నమోదు చేసిన తాను ప్రధానంగా నిరుపేదల సమస్యలపై, అవినీతి, అక్రమాలపై, గ్రామాలలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై ధైర్యంగా మరింత కథనాలు రాస్తూ ప్రజలకు అండగా నిలుస్తారని సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారులు బండి నారాయణ పేర్కొన్నారు. తనను సన్మానించిన దళిత మండల నాయకులకు, బిసి సంఘం నాయకులకు, మైనార్టీ నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

## దొడ్డు రకం ధాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం

**నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 25 ( ప్రజా ప్రతిభ)**

ఇందల్వాయి మండలం చంద్రాయణపల్లి, గన్నారంలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం సేకరణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మకం విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయగా, ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులు



వేచిచూడాల్సిన పరిస్థితి తలెత్తకూడదని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని తూకం జరిపించి, వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా రవాణాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రాలలో ధాన్యం సేకరణలో జాప్యం చేయడం, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరిగితే, అకాల వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణ ప్రక్రియలో అలసత్వానికి తావు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని, దొడ్డు రకం సేకరణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. రైతులు ఏ దశలోనూ ఇబ్బందులకు గురి కాకుండా చూడాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో షామియానాలు, తాగునీరు వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో పూర్తయ్యేలా పర్యవేక్షణ జరపాలని, తద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ హితవు పలికారు. ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగులు వంటి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. నిర్ణీత ప్రమాణాలకు లోబడి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేలా క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, డీ.ఎ.ఓ వీరస్వామి, ఎ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, ఎం.పీ.డీ.ఓ అనంత్ రావు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు

# కొట్ర శ్రీనివాసును పరామర్శించిన

## గుర్రంపోడు మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)**

గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామ బిఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు కొట్ర శ్రీనివాసు అనారోగ్యానికి గురికావడంతో, బి ఆర్ ఎస్ గుర్రపోడు మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు శనివారం ఆయనను పరామర్శించారు.గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్న శ్రీనివాసు ప్రస్తుతం నల్లగొండలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తిరుపతిరావు ఆసుపత్రికి చేరుకుని, శ్రీనివాసు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు అందుతున్న చికిత్స గురించి డాక్టర్లతో చర్చించి, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. శ్రీనివాసు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ సల్వాది నాగేష్, మండల యువ నాయకులు ఆవుల కృష్ణ,నాగేశ్వరరావు, మామిడి నరేష్,యర్సనగండ్ల శేఖర్, జెల్ల లింగయ్య,కొట్ర నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌తో మీడియా

# అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల భేటీ



**నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 25 ( ప్రజా ప్రతిభ)**

నిజామాబాద్ జిల్లా నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో శనివారం ఆయన ఛాంబర్లో భేటీ అయ్యారు. జిల్లా డీఎంఏసీ సభ్యులను పరిచయం చేసుకుని, వారికి సభ్యత్వ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓకు అనుగుణంగా అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. త్వరలోనే కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, డీఎంఏసీ సభ్యులు ఏ.నర్సింలు, ఆర్.భూపతి, జి. సాయి ప్రసాద్, సీ.హెచ్.జాన్సన్, ఎంఏ. మాజిద్, కే.రాందయానంద్, ఎండీ.గౌస్, ఎల్. బాల్ కుమార్, ఎస్. శ్రీకాంత్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటి నుండి జన గణన

# స్వీయ నమోదు ప్రక్రియ

**నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 25(ప్రజా ప్రతిభ)**



జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజలు అందరూ జన గణన స్వీయ నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జన గణన స్వీయ నమోదు కోసం ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు.హెచ్ టీ టీ పి ://ఎస్ ఈ.సెన్సస్.గవర్నమెంట్ .ఇన్ పోర్టల్ ద్వారా ఎవరికి వారు జన గణన స్వీయ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. భారత ప్రభుత్వం జన గణన -- 2027 ప్రక్రియను రెండు దశలలో చేపడుతోందని అన్నారు. మొదటి దశలో మే 11 నుండి జూన్ 09వ తేదీ వరకు ఇండ్ల గణన చేస్తారని కలెక్టర్ వివరించారు. రెండవ దశలో 2027 ఫిబ్రవరి 09వ తేదీ నుండి 28వ తేదీ వరకు జనాభా గణన, కుల గణన ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 26 నుండి స్వీయ గణన (సెల్ఫ్- ఏనుమేరేషన్ ) ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొనాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఇండ్ల గణన కోసం 11.05.2026 నుండి 09.06.2026 వరకు మీ ఇంటి వద్దకు వచ్చే నమోదు అధికారికి అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. జన గణన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా స్వీయ నమోదు చేసుకుని, ఇండ్ల గణనకు వచ్చే అధికారికి సరైన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

## ఇన్స్పెక్టర్ స్థాయి నుండి ఏసీపీగా ప్రమోషన్ పొందిన అధికారిని అభినందించిన జిల్లా పోలీస్ కమిషనర్...




నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 25 (ప్రజాప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర డి.జి.పి. ఆదేశానుసారముగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నుండి ఏ.సి.పీ గా ప్రమోషన్ పొంది, నిజామాబాద్ జిల్లాపోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. అధికారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్నటువంటి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ స్థాయి నుండి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు ఆఫీసర్ గా ప్రమోషన్ రావడంతో, ఆఫీసర్ ఆనందం వ్యక్తం చేశారని,ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ను, జిల్లా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు.పదోన్నతి పొందినటువంటి వారి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.పి. శ్రీశైలం , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ , నిజామాబాద్.

## ప్రమాదవశాత్తు పాలెం వాసి మృతి...

### మరో ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు...

నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)

నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఎనుగంటి గంగారం (63)ప్రమాదవశాత్తు మృతి చెందారు. మోర్తాడ్ మండల ఎస్సై,బి. రాము కథనం మేరకు వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. పాలెం గ్రామానికి చెందిన ఎనుగంటి గంగారం పని నిమిత్తం తిమ్మాపూర్ గ్రామానికి వెళ్లి తిరిగి పాలెం గ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో తిమ్మాపూర్ గ్రామ శివారులో నేర కిషన్ అనే రైతుకు చెందిన వడ్ల కళ్ళం వద్ద టీ.ఎస్. ఓ. 2- యూ.ఏ.3588 నంబర్ గల లారీ యొక్క డ్రైవర్ కందరి జగన్ లారీని అజాగ్రత్తగా రివర్స్ చేస్తు రోడ్డుపైకి రావడంతో మోటార్ సైకిల్ పై వస్తున్న పాలెం గ్రామానికి చెందిన ఎనుగంటి గంగారం డి కొనడంతో చాతికి, ముక్కు కు బలమైన గాయాలు కావడంతో అక్కడే మరణించాడని ఎస్సై, బి. రాము తెలిపారు. మృతి చెందిన ఎనుగంటి గంగారం కుమారుడు ఎనుగంటి గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. ఇదే రోజున మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కమ్మర్పల్లి మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన ఆవారి సోమ పెద్ద బాజన్న, నడిపి బాజన్నలు ఉప్పులూరు గ్రామం నుండి ఆర్మూర్ వైపు వెళుతుండగా మార్గమధ్యంలో మోర్తాడ్ గ్రామ శివారులో గల జాతీయ రహదారి పై అశోక్ లేలాండ్ గూడ్స్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వారు ఇరువురు గాయాల పాలయ్యారని, వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు మోర్తాడ్ మండల ఎస్సై, బి. రాము. తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకై రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించినట్లు ఎస్సై, తెలిపారు.

## 15 ఏళ్ల లోపు వయస్సు బాలికలు హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవాలి

### -డాక్టర్ విజయ్ కుమార్..



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 25.

15 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. మండలం కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు (హెచ్ పి వి) వ్యాక్సిన్ ఇవ్వడం మొదలుపెట్టినట్లు తెలిపారు..ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నివారించడానికి 14 ఏళ్ల వయసుగల బాలికలకు హెచ్ పివి వ్యాక్సిన్ ను ప్రభుత్వం ఉచితంగా అందించి క్యాన్సర్ కు కారణం అయ్యే హెచ్ పివి వైరస్ నుండి బాలికలకు ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుందన్నారు.ఈ వ్యాధిని నివారించడానికి హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవడం చాలా ముఖ్యం.ఈ వ్యాక్సిన్ ను 15 ఏళ్ల ఆడపిల్లలందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,ఆశ వర్కర్స్,తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంని కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే..

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 25.



ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రహదారులు,మౌలిక వసతులు,అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల విడుదల,నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎంకి వివరించారు.ముఖ్యంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమస్యలను శ్రద్ధగా విని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

## నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా బ్యూ రో, ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ



శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జిఓ ననుసరించి నియమ నిబంధనలు పాటించాలని అన్నారు.మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు.అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా అక్రిడిటేషన్ కోసం నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశం లో డిపిఆర్ఓ ఎం.డి. రఫిక్, కమిటీ సభ్యులుఎం.డి. షఫీ అహ్మద్, గడ్డం దేవేందర్,బి.పృథ్వీరాజ్, బండారి లక్ష్మణ్,ఎం.డి. అబ్దుల్ గఫార్, చుంచు రవి,కే.రాజేష్, వడ్లకొండ వీరయ్య, బి.అశోక్. పాల్గొన్నారు.


## గిరిజన చట్టాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించకూడదు.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ





అధికారులు గిరిజన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ హక్కుల, పేసా, ఎల్.టి.ఆర్ చట్టాలపై ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, పోలీస్, అటవీ, రెవెన్యూ, అధికారులకు గిరిజన చట్టాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై, అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన అటవీ హక్కుల చట్టం, పేసా చట్టం, భూ బదిలీ నియంత్రణ ( ఎల్ టి ఆర్) చట్టాలపై అధికారులకు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి అవగాహనతో చట్టాలను అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఐటీడీఏ ఏపీవో నాగోరావు, డిఆర్డిఏ పిడి చంద్రశేఖర్, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఫారెస్ట్, పోలీస్ అధికారులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న గంగారం గ్రామంలో తీవ్ర మంచినీటి ఎద్దడి

### పట్టించుకోనిబర్లగూడెం జి.పి. అధికారులు

### మోటార్ రిపేర్ల పేర్లతో వదిలివేశారు

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ...

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం పంచాయతీ చిన గంగారం గ్రామంలో తీవ్ర మంచినీటి ఎద్దడి నెల కొంది. సుమారు 8 నెలల క్రితం అప్పటి పంచాయతీ ప్రత్యేక అధికారుల పాలనలో అప్పుడు విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి, మోటార్ రిపేర్ పేరుతో బోరింగ్ నుండి, మోటార్ వెలికి తీసి, నిర్లక్ష్యంగా వదిలేశారు. సుమారు 60 ఆదివాసి కుటుంబాల కలిగిన ఈ గిరిజన గ్రామంలొ గ్రామపంచాయతీ కి సంబంధించిన బోరు అధికారుల నిర్లక్ష్యానికి, 8 నెలలుగా పనిచేయకుండా, మోటార్ను మూలపడేసారని, మిషన్ భగీరథ వాటర్ అడపా వస్తున్నాయని, వచ్చే కొద్దిపాటి నీళ్లు గృహ అవసరాలను సరిపోవటం లేదని గ్రామ ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో రెండు దశాబ్దాల క్రితం వేసిన చేతిపంపులు ద్వారా వచ్చే కొద్దిపాటి నీరు, మిషన్ భగీరథ నీరు సరిపోక, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు తెలిపారు. గత సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత విధులు నిర్వహించిన జిపి కార్యదర్శి, ప్రత్యేక అధికారులు మోటార్ రిపేర్ నిమిత్తం సుమారు 35 వేల రూపాయల వరకు డ్రా చేసి, దొంగ బిల్లు లతో నిధులు స్వాహా చేశారని, గ్రామ గిరిజనులు ఆరోపించారు. మోటార్ రిపేర్ చేయకుండా ఎనిమిది నెలలుగా అక్కడే పడి వేసిన గత పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారులపై విచారణ నిర్వహించాలని, ప్రస్తుత నూతన సర్పంచి, పాలకవర్గం, కార్యదర్శి స్పందించి,గ్రామానికి పూర్తిస్థాయి మంచినీటి సరఫరా చేయాలని, పంచాయతీ బోరు బావికి వెంటనే మరమ్మతులు నిర్వహించాలని, గ్రామ గిరిజనులు కోరుతున్నారు. ఉదయం పూటనే కూలి పనులకు వెళ్లి, సాయంత్రం పొద్దుపోయిన తర్వాత ఇళ్లకు వస్తే గృహ అవసరాలకు మంచినీళ్లకు తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ములుగు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి,తమ గిరిజన గ్రామానికి మంచినీటి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించే విధంగా ఆదేశాలు జారీ చేసి న్యాయం చేయాలని , దొంగ బిల్లులు పెట్టి స్వాహా చేసిన అధికారులపై విచారణ నిర్వహించి, సస్పెండ్ చేయాలని, చిన్న గంగారం గ్రామ గిరిజనులు పత్రికా ముఖంగా ములుగు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.




## జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ

జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులందరూ జనాభా స్వీయ గణనను చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా మొదటి దశ అయిన గృహ లెక్కింపు మరియు గృహ వసతి గణన 11.05.2026 నుండి 09.06.2026 వరకు నిర్వహించబడనుందని తెలిపారు.ఈ ప్రక్రియకు ముందుగా ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు స్వీయ లెక్కింపు సదుపాయాన్ని వెబ్ పోర్టల్ ద్వారా 26.04.2026 నుండి 10.05.2026 వరకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ గృహ మరియు కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ప్రజలుఇంటి సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడానికి ఇది సులభమైన మరియు వేగవంతమైన విధానమని అన్నారు. మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా నమోదు చేసుకోవచ్చుని సూచించారు.నమోదు పూర్తయిన తర్వాత ఒక యూనిక్ కోడ్ వస్తుందని, దీనిని తదుపరి గణనాధికారి కు చూపించాలన్నారు. స్వీయ లెక్కింపులో పాల్గొనడం ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, బ్యాంకు ఉద్యోగులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు మరియు ఇతర వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరూ 26.04.2026 నుండి 10.05.2026 వరకు స్వీయ లెక్కింపులో తప్పనిసరిగా పాల్గొని జనగణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. ప్రకటనలో తెలిపారు.



# ఎండల తీవ్రత దృష్ట్యా ఆన్ లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభం

## ములుగు సూపెరింటెండింగ్ ఇంజనీర్ . బి బిక్షపతి

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25, ప్రజా ప్రతిభ



రోజు రోజుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలో వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించడానికి ఆసక్తి చూపుతున్నారని ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. వినియోగదారుల సౌలభ్యం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టి జి ఎన్ పి డి సి ఎల్ ) డిజిటల్ చెల్లింపుల విధానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు: ప్రతి ఏటా 10 శాతం విద్యుత్ వినియోగదారులు తమ నెలవారీ బిల్లులను టి జి ఎన్ పి డి సి ఎల్ యాప్, టి. వ్యాలెట్, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం , వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చెల్లిస్తున్నారని తెలిపారు. గణాంకాలను పరిశీలిస్తే:2024- 25 ఆర్థిక సంవత్సరం లో 6793 మంది వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లింపులు చేయగా,2025- 26 ఆర్థిక సంవత్సరం లో 7807 మంది వినియోగదారులు డిజిటల్ విధానం ద్వారా చెల్లింపులు చేసారని తెలిపారు.వేసవి తీవ్రత - ఇంటి వద్దే ఉండండి.. సురక్షితంగా చెల్లించండి!ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున, వినియోగదారులు బిల్లుల చెల్లింపు కోసం బయటకు వచ్చి ఎండ దెబ్బకు గురికావద్దని ఎస్.ఈ విజ్ఞప్తి చేశారు."వేసవి తాపం దృష్ట్యా వినియోగదారులు విద్యుత్ కార్యాలయాల వద్ద ఉన్న కౌంటర్లకు రావాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లోనే ఉండి, సురక్షితంగా ఆన్ లైన్ పద్ధతుల ద్వారా బిల్లులు చెల్లించి ఎండల నుంచి రక్షణ పొందండి" అని ఆయన సూచించారు.ఆన్ లైన్ చెల్లింపుల ప్రయోజనాలు:సౌలభ్యం: కార్యాలయ కౌంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎక్కడి నుంచైనా చెల్లింపు చేయవచ్చు.సమయ ఆదా: కేవలం రెండు నిమిషాల్లో ఆలస్యం లేకుండా చెల్లించవచ్చు.తక్షణ ధృవీకరణ: లావాదేవీ తక్షణమే నమోదవుతుంది.సమాచారం: ప్రతి నెల విద్యుత్ బిల్లుల వివరాలు నేరుగా వినియోగదారుని మొబైల్‌కు అందుతాయి.పారదర్శకత: అకౌంటింగ్ వ్యవస్థ పారదర్శకంగా, సురక్షితంగా ఉంటుంది.చెల్లింపు విధానం:విద్యుత్ వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని ప్లే స్టోర్ లో టి జి ఎన్ పి డి సి ఎల్, అని టైప్ చేసి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. అందులో విద్యుత్ బిల్లుపై ఉన్న యుఎస్సి నంబర్ నమోదు చేసుకొని ప్రతి నెల బిల్లులను సులభంగా చెల్లించవచ్చు. ఇలా చేయడం వల్ల ప్రతి నెల చెల్లించవలసిన మొత్తంపై ముందస్తు సమాచారం అందుతుందని ఆయన స్పష్టం చేశారు.వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా, సేవలను సులభతరం చేయడం మరియు ఆధునీకరించడం దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తుందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ వివరించారు.

# మీకు మీరే ఎన్యూమరేటర్లు

## -తహశీల్దార్ నాగరాజు

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 25.



జన గణన -2027 కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో మీ వివరాలను మీరే ఎన్యూమరేటర్ పోర్టల్లో పొందుపర్చుకునే అవకాశం ఉందని మండల తహసీల్దార్ నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 26 నుంచి మే 10వ తేదీ ఎన్యూమరేషన్ అందుబాటులో ఉంటుందన్నారు.ఇంటి సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడానికి సులభమైన, వేగవంతమైన విధానమన్నారు. మొబైల్ [illegible]ర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా నమోదు చేసుకోవచ్చుని తహసీల్దార్ తెలిపారు.వివరాలు నమోదు తరువాత యూనిక్ కోడ్ పొందాలని, అనంతరం ఇంటికి వచ్చే గణనాధికారికి చూపించాలన్నారు.మండలంలోని ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ ఉద్యోగులు,యువత,మహిళా సంఘాలు,స్వయం సహాయక సంఘాలు,బ్యాంకు ఉద్యోగులు,ఇతర రంగాల వారు స్వీయ లెక్కింపులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.


# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ మీట్ ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,








మహబూబాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ లో శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు జనాభా గణాంక అధికారి కె. అనిల్ కుమార్ తో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పి పి టి ) ద్వారా వివరించారు,జనాభా లెక్కల స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) -- 2027..లి తేదీలు: ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు..ఇప్పుడు ప్రజలే తమ వివరాలను తామే నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది! ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా మీ కుటుంబ వివరాలను నమోదు చేసుకోండి.స్టెప్ బై స్టెప్ విధానం:1 సంబంధిత లింక్ ఓపెన్ చేయండి2 సెల్ఫ్ ఏనుమేరేషన్ లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చ ఎంటర్ చేసి వెరిఫై అండ్ ప్రొసీడ్ క్లిక్ చేయండి.3 వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయండి.4 ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలి. వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై అండ్ ప్రొసీడ్ క్లిక్ చేయండి. తరువాత మీకు నచ్చిన భాషను ఎంచుకోండి.లి5 మీ జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయండి.6 మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, మీ ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయండి.7 ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయండి.8 సబ్మిట్ చేసిన తరువాత హె చ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ ఇ ఐ డి వస్తుంది. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచండి. 9 మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ ఇ ఐ డి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారు.మన బాధ్యత -- మన సమాచారం స్వయంగా నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకుందమన్నారు.దేశంలోనే అతిపెద్ద ప్రజా భాగస్వామ్య కార్యక్రమం జనాభా గణన 2027, కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26 ఆదివారం నుండి మే 10 వరకు జిల్లాలో స్వీయ గణన కార్యక్రమం కొనసాగుతుందని ఇందులో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు, ఇండ్ల జాబితా గణన, జనాభా గణన మొదటి దిశ మే 11, 26 నుండి జూన్ 9 26 వరకు (30) రోజులు కొనసాగుతుందని, ప్రతి ఇంటి సమాచారం నమోదు చేయబడుతుందని, ఇంటి పరిస్థితి సౌకర్యాలు ప్రాథమిక సమాచారం సేకరించబడుతుందన్నారు,స్వీయ గణన ఆన్లైన్ పోర్టల్ వెబ్సైటును సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే గణనలో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినప్పుడు మీ ఐడి తెలియపరచాలని తెలిపారు,జనగణన వల్ల ప్రతి ఒక్కరి భవిష్యత్తు కార్యచరణ విధానాలకు ఖచ్చితమైన ఆధారం, వనరుల సరి అయిన పంపిణీ, ప్రణాళికలు, మెరుగైన సౌకర్యాలు పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తమ ప్రాంతాల అభివృద్ధికి సహాయ, సహకారాలు పథకాల అమలు జనాభా గణాంకాలు ద్వారా వెల్లడించడం జరుగుతుందన్నారు,మీ సమాచారం పూర్తిగా సురక్షితంగా ఉంటుందని, జనాభా లెక్కల చట్టం 1948 ప్రకారం మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, పేర్లు గుర్తింపు బహిర్గతం చేయబడవు, పనులు లేదా ఇతర ఏ దర్యాప్తుల ప్రయోజనాల కోసం ఈ సమాచారాన్ని ఉపయోగించబడదన్నారు,సర్వే సిబ్బంది గుర్తించబడిన వారు వచ్చినప్పుడు ఖచ్చితమైన సంపూర్ణమైన వివరాలు ఇవ్వాలని, మీరు సరియైన సమాచారం భవిష్యత్తులో అనేక విధాలుగా ఉపయోగపడుతుందని జనాభా గణనలో గర్వంగా పాల్గొనాలని, దేశ అభివృద్ధికి సహకరించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు,ప్రజలు, చాంబర్ ఆఫ్ కామర్స్ సిబ్బంది, స్వయం సహాయక బృందాల సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, సూచించారు,జిల్లాలో ఈ జనాభా గణన కార్యక్రమం నిర్వహణ కోసం సుమారు (1764) మంది సిబ్బందిని నియమించడం జరిగిందని వారికి రెండు దఫాలుగా శిక్షణ పూర్తి చేయడం జరిగిందనీ, ఇప్పటికే ప్రింటర్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా తదితర సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడం జరుగుతుందని, మరింత6 ప్రచారం నిర్వహించి ఈ జనాభా గణన కార్యక్రమాన్ని చేయడం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు,

ప్రతి ఒక్క అధికారి మండల స్థాయి అధికారి వారికి కేటాయించిన ప్రకారం సర్వే సిబ్బందికి సహకరిస్తూ ఉండాలని సూచించారు, ఈ సమావేశంలో సిపిఓవి.శ్రీనివాసరావు, జిల్లా గణాంక అధికారులు జి అశోక్, రంధన్, తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

## ఆర్టీసీ కార్మికులు





మహబూబాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ లో శనివారం డిపో నందు టీ జి ఎస్ ఆర్ టి సి కార్మికుల చిరకాల వాంఛ ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం మరియు 11% 2021 పిఆర్సి అమలు యూనియన్ల పునరుద్ధరణ మొదలగు అంశాలను ఆర్టీసీ కార్మికుల కొరకు బహుమతిగా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మహబూబాబాద్ డిపో నందు పాలాభిషేకం చేసినారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్ రెడ్డి, మల్లయ్య, పాపిరెడ్డి , రుక్మిణి, ఉష,నబి ,షబ్బీర్, ఖలీల్, బి ఏ కుమార్ ,అశోక్, కిష్టయ్య ,భూషణం మరియు ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి..

## - బచ్చన్నపేట ఎస్సై ఏ. శ్రీకాంత్




బచ్చన్నపేట, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ):

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని బచ్చన్నపేట ఎస్సై ఏ శ్రీకాంత్ అన్నారు. మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... గ్రామానికి సంబంధించిన వివరాలను సర్పంచి రవికుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పోలీసులకు తమ వంతు సహకరిస్తే దానికి రెట్టింపుగా పోలీసులు ప్రజలకు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించలని సూచించారు. ఫిర్యాదుదారులు ఎవరైనా ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావోచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల రాజిరెడ్డి, పోలీసు సిబ్బంది తిరుపతి రెడ్డి, భాను చందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ ఈసీసీ డే

జనగామ, ఏప్రిల్ 25

జనగామ పట్టణంలోని వడ్డెరవాడ లో అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ ఈసీసీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా 7 వ వార్డు కౌన్సిలర్ కమర్ సుల్తానా మరియు 8 వ వార్డు కౌన్సిలర్ సందుపట్ల మంజుల అంగన్వాడి సూపర్వైజర్ బి పూర్ణిమ హాజరైనారు ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దిట్టుగా అంగన్వాడి సెంటర్లు నడుస్తున్నాయని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి సెంటర్ లోనే చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలందరూ సంవత్సరంలో నేర్చుకున్న అంశాలన్నీ ప్రదర్శించారు విశిష్ట అతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ బి.పూర్ణిమ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో నేర్చుకున్న అంశాలన్నీ పిల్లలతో చెప్పించడం జరిగింది. మరియు అంగన్వాడీ కేంద్రం ప్రైవేట్ స్కూలుకు దీటుగా చెప్పడం జరుగుతుంది ఇందులో చిన్నారులకు అన్ని రకాల అభివృద్ధిలో భాషాభివృద్ధి శారీరక అభివృద్ధి మేధో వికాసము సృజనాత్మకత సాంఘిక అభివృద్ధి ఈ అభివృద్ధిలో అంగన్వాడి కేంద్రంలో పిల్లలు చక్కగా నేర్చుకుంటున్నారు పిల్లలను అంగన్వాడికి పంపించడం వల్ల ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రత పౌష్టికాహారం పై అవగాహన కలుగుతుందని ప్రవేట్ పాఠశాలలకు దిట్టుగా మన సెంటర్లలో విద్యా అందుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియు అంగన్వాడీ టీచర్ ఎల్ రాములమ్మ మరియు చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ స్వీయ జనగణనకు అవకాశం..

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: మున్సిపల్ కమిషనర్ యోగేష్

### .ఇంటికి ఉద్యోగి వచ్చే వరకు వేచి ఉండొద్దు.. ఒవ.షవఅ-ంబం.స్త్రశీజ.అఅ ద్వారా ఆన్లైన్‌లో వివరాలు నమోదు చేసుకోండి



శంకర్‌పల్లి, ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ/సురేష్

నేటి నుండి మే 10 వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ స్వీయ జనగణన కార్యక్రమం ప్రజలకు అందుబాటులో ఉంటుందని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగణన సమయంలో ప్రభుత్వ ఉద్యోగి ఇంటికి వచ్చి వివరాలు అడిగే వరకు ప్రజలు వేచి ఉండకుండా, తామే స్వయంగా ముందుకొచ్చి కుటుంబ వివరాలను నమోదు చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ.. ప్రజలు ఒవ.షవఅంబం.వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లోకి వెళ్లి తమ కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా తదితర సమాచారాన్ని సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా సమయం ఆదా అవుతుందని, అలాగే జనగణన ప్రక్రియ వేగంగా పూర్తయ్యే అవకాశముందని వెల్లడించారు. ప్రతి కుటుంబం బాధ్యతగా ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వానికి సరైన సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు అందరూ ఈ స్వీయ జనగణన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ యోగేష్ ప్రకటనలో కోరారు. జనగణన అనేది దేశాభివృద్ధికి అత్యంత కీలకమని, ప్రభుత్వ పథకాలు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఇది ఆధారమవుతుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ పూర్తి వివరాలు నమోదు చేసి జనగణన విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌ల్లో లేని మహిళలను గ్రూపుల్లో చేర్పించాలి

### రాజేంద్ర నగర్ సర్కిల్ డీప్యూటీ కమీషనర్ సురేందర్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏఫ్రిల్ 25,(ప్రజా ప్రతిభ)

సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల్లో లేని మహిళలను గ్రూపుల్లో చేర్పించాలని రాజేంద్ర నగర్ సర్కిల్ డీప్యూటీ కమీషనర్ సురేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా పీ అండ్ టీ కాలనీలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్. హెచ్. జి) గ్రూపుల బ్యాంక్ లింకేజ్ చెక్కులను ఎస్. హెచ్. జి సభ్యులకు పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డీప్యూటీ కమీషనర్ సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గ్రూప్ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే అక్కడ ఆయన ఓటర్స్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై, తమ ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. అదేవిధంగా ఎస్. హెచ్. జి గ్రూపుల ఏర్పాటు పై అవగాహన కల్పిస్తూ భారీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ లు ఇంటింటికీ వెళ్లి డోర్ టు డోర్ సర్వే నిర్వహించి వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, గ్రూపుల్లో సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ స్వాతి, ఎంటమాలజీ టీమ్, శానిటేషన్ టీమ్ పాల్గొన్నారు.

# పేటలో పెట్రోల్ కొరత

### బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు

### ఉదయం నుంచి సాయంత్రం వరకు బార్లు తీరిన వాహనదారులు

### దూర ప్రయాణికులకు ఎదురైన మొప్పు

### పెట్రోల్ కొరత ఉన్నప్పుడు కాళీ బాటిల్ లో పెట్రోల్ కొట్టకూడదు

### కానీ పెట్రోల్ బంకుల్లో నామ్స్ ను ఉల్లంఘన




అశ్వారావుపేట, ఏప్రిల్ 25 (ప్రజా ప్రతిభ) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో పెట్రోల్ కొరత ఏర్పడింది . పట్టణంలోని ఆరు పెట్రోల్ బంకుల్లో కూడా పెట్రోల్ మరియు డీజిల్ నో స్టాక్ బోర్డులతో దర్శనమిచ్చాయి. ఎటువంటి సమాచారం లేకుండా సడన్గా నో స్టాక్ బోర్డర్ను చూసిన వాహనదారులు అందరూ పెట్రోల్ బంకుల చుట్టూ బారులు తీరారు. అన్ని పెట్రోల్ బంక్ లలో పెట్రోల్ మరియు డీజిల్ అయిపోయి రెండు పెట్రోల్ బంకుల్లో మాత్రమే పవర్ పెట్రోల్ ఉండటంతో, పవర్ పెట్రోల్ పై మక్కువ చూపిన వాహనదారులు పెట్రోల్ కోసం క్యూలైన్లో నిలబడ్డారు. అంతేకాకుండా వాటర్ క్యాన్లు బాటిళ్లలో నింపుకొని వెళ్లారు. మరి ఎటువంటి సమాచారం లేకుండా పెట్రోల్ బంకులలో పెట్రోల్ మరియు డీజిల్ ఏ విధంగా అయిపోయిందో ఇప్పటికీ వాహనదారులకు అర్థం కాని పరిస్థితి. ఇది ఇలాగే కొనసాగితే, రవాణా వ్యవస్థకు చాలా ఇబ్బంది కలుగుతుంది.



#### పక్క దేశాల యుద్ధాల కారణానేనా పెట్రోల్ కొడతా

అశ్వారావుపేట పట్టణంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్ బంకులన్నీ మూతపడ్డాయి. పలుచోట్ల నో స్టాక్ బోర్డులు, పలుచోట్ల సాంకేతిక లోపాలు, మరియు కొంతమంది అయితే ధరలు పెరుగుతున్నాయని ఇలా చేస్తున్నారని పుకార్లు పుట్టిస్తున్నారు. ఎక్కడో యుద్ధం జరిగితే ఇక్కడ చమురు కష్టాలు మొదలు కావడం ఏమిటి అని ప్రతి సామాన్యుడు ప్రభుత్వాలకు ప్రశ్నలు వేస్తూ ఉన్నారు. ఇప్పటివరకు కూడా తెలంగాణలో చమురు కష్టాలు లేవు, కానీ పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో పలు జిల్లాల్లో పెట్రోల్ డీజిల్ కొరత ఉన్నట్లుగా వార్తలు విత్తన నేపథ్యంలో నేడు అశ్వారావుపేట పట్టణంలో కూడా పెట్రోల్ మరియు డీజిల్ కొడతా కనిపిస్తూ ఉంది.

#### పెట్రోల్ ధరలు పెరుగుతున్నాయని పుకార్లు నిజమేనా !

ఇప్పటివరకు కూడా పెట్రోల్ కు సంబంధించిన ఇబ్బందులు ఎక్కడా కనిపించిన దాఖలాలు లేవు, కానీ గత రెండు రోజుల నుంచి ఈ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతాయేమోనని, అందువల్లే కృత్రిమంగా పెట్రోల్ కొరత బంకులు వారు చేస్తున్నారేమోనని అనుమానాలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరి ధరలు పెరుగుతాయేమోనని నెపంతో పెట్రోల్ బంకులు వారు ఇలా చేస్తున్నారా.

#### ఎన్నో ప్రజా అవసరాలు తీర్చే రవాణా స్తంభించనుందా!

నేడు అశ్వారావుపేట లో కనిపిస్తున్న వింత ధోరణి ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పెట్రోల్ కొరతతో ఆరు బంకులలో పెట్రోల్ డీజిల్ను ఖాళీ చేసేసారు. అంటే కేవలం వదంతులు వచ్చాయని అందరూ కంగారుపడి ఫుల్ ట్యాంకులు మరియు బాటిలలో పట్టుకొని వెళ్లడం వల్ల పెట్రోల్ బంకులు అన్ని ఖాళీ అయిపోయాయా?.. లేక పెట్రోల్ కొరత ఉన్నది నిజమేనా, ఎప్పటికీ అర్థం కావడం లేదు. పెట్రోల్ కొరత వల్ల జనజీవనం స్తంభించి పోతుంది. రవాణా ద్వారా వచ్చే సౌకర్యాలు నిలిచిపోతాయి. మరి త్వరలో రవాణా అయిపోతే ఇతర సౌకర్యాలకు ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడాల్సి వస్తుందో ప్రభుత్వం ఆలోచించాలి.

#### రవాణా ఆగిపోతే, ఇతర ఇతర సౌకర్యాల కోసం ప్రజల పడే ఇబ్బందులు ఎలా ఉండిపోతున్నాయి

అశ్వారావుపేట పట్టణంలో పెట్రోల్ కొరత డీజిల్ కొడతా నిజంగానే ఉందా విత్రిమంగా కొరతను సృష్టిస్తున్నారా అనే విషయాలు సంబంధించిన లేఖ మెటాలజీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఈ పెట్రోల్ కొరత ఎందుకు వస్తుందో, గతంలో ఎప్పుడూ లేనివిధంగా వాహనదారులు ఆందోళన ఎందుకు చెందుతున్నారో, ఇందుకు గల ప్రధాన కారణాలు ఏమిటో కేవలం పెట్రోల్ బంకుల యాజమాన్యాలు చేస్తున్నటువంటి గ్రామాన్ని నిజంగా కొడతా ఏర్పడిందా? సాంకేతిక లోపాలు గతంలో ఎప్పుడూ చోటు చేసుకోకుండా ఉంటాయా. కేవలం ఎప్పుడు ఏర్పడినటువంటి సాంకేతిక సమస్య నేడు మాత్రమే ఎందుకు ఏర్పడింది. ఇలా ఎన్నో ప్రశ్నలకు జవాబులు రావాల్సి ఉంది. మరి ఇది పుకార్లు అయితే అధికారులు స్పందించి, హిందువు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పెట్రోల్ కొరత అనేది నిజమే అయితే, తర్వాత చేయబోయే తక్షణ కర్తవ్యాలను ముందే ఊహించి అందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మహనీయుల ఆశయాలు యువతకు మార్గదర్శకం..

### యువత వారి అడుగుజాడల్లో నడవాలి: చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి

### .ఫతేపురంలో అంబేద్కర్--పూలే--జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ.. ఘనంగా జరిగిన కార్యక్రమం

శంకర్‌పల్లి, ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ/సురేష్

మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత నడవాలని తెలంగాణ శాసన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలను ప్రతి యువకుడు ఆచరించాలని సూచించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య, హక్కుల కోసం వారు చేసిన పోరాటం నేటికీ మార్గదర్శకమని తెలిపారు. శుక్రవారం రాత్రి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను డా.పట్నం మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్‌తో కలిసి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పన ద్వారా దేశానికి దిశానిర్దేశం చేశారని, పూలే సామాజిక సమానత్వం కోసం పోరాడారని, జగ్జీవన్ రామ్ పేదల హక్కుల కోసం నిలబడ్డారని పేర్కొన్నారు. వీరి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి అని, యువత విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని హితవు పలికారు.



గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి విగ్రహాల ఏర్పాటు వల్ల రాబోయే తరాలకు చైతన్యం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మాన్నగారి వెంకటరెడ్డి, సీనియర్ నేత చిన్న శ్రీశైలం యాదవ్, శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ అఖిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, ఫతేపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## శంకర్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ..

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్‌వో డా.శ్రీనివాస్

### .పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా నివారణ.. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి

శంకర్‌పల్లి, ఏప్రిల్ 25 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రజల్లో మలేరియా వ్యాధిపై అవగాహన పెంపొందించి, నివారణ చర్యలు పాటించేలా చైతన్యం కలిగించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యమని వైద్యాధికారులు తెలిపారు. ర్యాలీలో ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీని డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ర్యాలీ సందర్భంగా మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ దోమల పెరుగుదలను అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు. గ్రామాల్లో ప్రజలందరూ సమిష్టిగా పాల్గొని వ్యాధుల నియంత్రణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిలిచి ఉంటే దోమలు విపరీతంగా పెరిగి, మలేరియా వ్యాప్తి చెందే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు. అదేవిధంగా ఇంటి వద్ద పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, ఖాళీ పాత్రలు, నీటి తొట్టెలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మలేరియా నివారణకు ప్రభుత్వ వైద్యశాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్టాఫ్, ఎంపీహెచ్‌ఏ(ఎం), ఎంపీహెచ్‌ఏ(ఎఫ్), ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గేమర్స్, యువత కోసం జియో న్యూ ప్లాన్..




**న్యూఢిల్లీ:** ప్రముఖ టెలికామ్ సంస్థ రిలయన్స్ జియో గేమర్స్‌ను, యువతను లక్ష్యంగా చేసుకుని సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. 'జియో యూత్ అండ్ గేమింగ్ ప్లాన్' పేరుతో వచ్చిన ఈ ప్లాన్ ధరను రూ.459 గా నిర్ణయించింది. డేటాతోపాటు గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను కూడా ఈ ప్లాన్‌లో అందిస్తున్నారు. ప్లాన్ వివరాల్లోకి వెళ్తే.. రూ.459 రీచార్జ్‌తో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ సమయంలో వినియోగదారులకు మొత్తం 61 జీబీ హైస్పీడ్ డేటా అందుబాటులో ఉంటుంది.

రోజుకు 2 జీబీ చొప్పున 56 జీబీ డేటాతో పాటు.. అదనంగా మరో 5 జీబీ డేటా కూడా అందిస్తారు. అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్‌ఎంఎస్‌లు కూడా ఈ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ ప్లాన్ ద్వారా జియో గేమ్స్, క్లౌడ్ గేమింగ్ యాక్సెస్‌ను మై జియో యాప్‌లో పొందవచ్చు. వీటితోపాటు మూడు నెలలపాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్, స్నాప్‌చాట్‌ం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తాయి. ముఖ్యంగా సుమారు రూ.35,100 విలువైన గూగుల్ జెమినీ ప్రో యాక్సెస్‌ను 18 నెలలపాటు ఉచితంగా అందిస్తుండటం ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణగా చెప్పవచ్చు.

గేమింగ్, సోషల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను ఒకేచోట అందించడం ద్వారా యువత సెగ్మెంట్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని జియో భావిస్తోంది. ఆసక్తి ఉన్న వినియోగదారులు మై జియో యాప్ లేదా జియో అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ప్లాన్‌ను రీచార్జ్ చేసుకునే అవకాశం ఉన్నది.

## 'పేటీఎం బ్యాంక్' లైసెన్స్ రద్దు..

**మరి యూపీఐ పనిచేస్తుందా?.. క్లారిటీ ఇచ్చిన కంపెనీ**

**పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను రద్దు చేసిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించడమే ప్రధాన కారణమని ఆర్బీఐ వెల్లడి**

**కస్టమర్లు తమ ఖాతాల్లోని బ్యాలెన్స్‌ను విత్‌డ్రా చేసుకోవచ్చని స్పష్టీకరణ**

**యూపీఐ, క్యూఆర్ కోడ్ చెల్లింపులపై ఎలాంటి ప్రభావం ఉండదని పేటీఎం ప్రకటన**




**న్యూఢిల్లీ:** ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు చెందిన పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రద్దు చేసింది. కస్టమర్ల వివరాల సేకరణలో లోపాలు, నిబంధనల ఉల్లంఘనల కారణంగా రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఆంక్షల ప్రక్రియ చివరికి లైసెన్స్ రద్దుతో ముగిసింది. డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా బ్యాంక్ కార్యకలాపాలు సాగాయని ఆర్బీఐ ఈ నిర్ణయానికి గల కారణాలను స్పష్టం చేసింది.

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు 2022లోనే మొదలయ్యాయి. తొలుత కొత్త కస్టమర్లను చేర్చుకోవడాన్ని నిషేధించింది. ఈ ఏడాది జనవరిలో ఆంక్షలను మరింత కఠినతరం చేస్తూ కొత్త డిపాజిట్లు, క్రెడిట్ లావాదేవీలు, వ్యాలెట్ టాప్-అప్‌లను పూర్తిగా నిలిపివేసింది. 2024 మార్చి 15 నాటికి ఎలాంటి కొత్త నిధుల స్వీకరణను అనుమతించలేదు. దీంతో బ్యాంకింగ్ కార్యకలాపాలు దాదాపుగా స్తంభించిపోయాయి. అప్పటి నుంచి కేవలం ఖాతాల్లో ఉన్న నగదును విత్‌డ్రా చేసుకునేందుకు మాత్రమే అనుమతి ఉంది. తాజా లైసెన్స్ రద్దుతో బ్యాంక్ కార్యకలాపాలు అధికారికంగా ముగిసినట్లయింది.

ఈ సందర్భంగా ఆర్బీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. "బ్యాంక్ యాజమాన్యం తీరు ప్రజా ప్రయోజనాలకు, డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకును కొనసాగించడానికి అనుమతించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు" అని తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

వన్97 కమ్యూనికేషన్స్, పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మకు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లో వరుసగా 51%, 49% వాటాలు ఉన్నాయి. 2015 ఆగస్టులో ఈ బ్యాంక్‌కు లైసెన్స్ లభించింది. నిబంధనల ప్రకారం ఈ బ్యాంక్ చిన్న మొత్తంలో డిపాజిట్లు స్వీకరించగలదు కానీ రుణాలు ఇవ్వలేదు.

### కస్టమర్లపై ప్రభావం ఉందా?

పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ రద్దు తమ వ్యాపారంపై ఎలాంటి ఆర్థిక ప్రభావం చూపదని పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ స్పష్టం చేసింది. ఆర్బీఐ ఆంక్షల తర్వాత పేటీఎం తన ప్రధాన చెల్లింపుల సేవలను బ్యాంకింగ్ విభాగం నుంచి వేరు చేసింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అనుమతితో భాగస్వామ్య బ్యాంకుల ద్వారా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను కొనసాగించడానికి అనుమతి పొందింది. పేటీఎం తన యూపీఐ హ్యాండిల్‌ను యెస్ బ్యాంక్ నేతృత్వంలోని మల్టీ-బ్యాంక్ వ్యవస్థకు మార్చింది. దీంతో కస్టమర్ల యూపీఐ చెల్లింపులు, క్యూఆర్ కోడ్ లావాదేవీలు, బిల్లు చెల్లింపులు వంటి రోజువారీ సేవలు యథావిధిగా కొనసాగుతాయి. వీటికి ఎలాంటి అంతరాయం ఉండదు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారు తమ ఖాతాల్లో ఉన్న బ్యాలెన్స్‌ను ఎలాంటి ఇబ్బంది లేకుండా విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే, కొత్తగా డబ్బు డిపాజిట్ చేయడం లేదా వ్యాలెట్ టాప్-అప్ చేయడంపై ఆంక్షలు కొనసాగుతాయి. మొత్తం మీద పేమెంట్స్ బ్యాంక్ మూతపడినప్పటికీ, పేటీఎం యాప్ ప్రధాన సేవలు నిరంతరాయంగా పనిచేస్తాయి.

## ఆంథ్రోపిక్‌లోకి గూగుల్ భారీ పెట్టుడులు




**న్యూఢిల్లీ:** సంచలనాల ఏఐ స్టార్టప్ సంస్థ ఆంథ్రోపిక్‌లో గూగుల్ భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఈ టెక్ దిగ్గజం 40 బిలియన్ డాలర్లు మేర పెట్టుబడి పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆంథ్రోపిక్ అధికారికంగా ప్రకటించింది.

ఒప్పందం ప్రకారం తొలుత 10 బిలియన్ డాలర్లను ఆంథ్రోపిక్‌లోకి గూగుల్ మళ్లించనుంది. మిగతా 30 మిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్ పనితీరుపై ఆధారపడి ఉంటుంది. ఆంథ్రోపిక్‌తో తమ సహకారాన్ని మరింత పెంచుకోనున్నట్లు ఇటీవల అమెజాన్ సంస్థ ప్రకటించింది. దానిలోభాగంగా తొలుత 5 బిలియన్ డాలర్లు, పనితీరు లక్ష్యాలు సాధిస్తే మరో 20 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఇటీవల వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే గూగుల్-ఆంథ్రోపిక్ ఒప్పందం గురించి ప్రకటన వచ్చింది. ఇప్పటికే ఈ రెండు కంపెనీల మధ్య ఉన్న పొత్తు.. ఈ డీల్‌తో మరింత విస్తరించనుంది. కస్టమ్ గూగుల్ చిప్స్, క్లౌడ్ కంప్యూటింగ్ సర్వీసెస్‌ను వాడుకొని ఆంథ్రోపిక్ తన సాంకేతిక సామర్థ్యాలను మరింత పెంచుకోనుంది.

# ఛేజింగ్‌లో కింగ్స్..

**రికార్డు లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించిన పంజాబ్..!**

**న్యూఢిల్లీ:** పంతొమ్మిదో సీజన్‌లో ఓటమెరుగని పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రను తిరగరాసింది. ప్రత్యర్థి మారినా, లక్ష్యం ఎంతైనా సరే అలవోకగా ఛేదిస్తున్న పంజాబ్ ఈ టోర్నీ చరిత్రలోనే అత్యధిక స్కోర్‌ను ఉఫ్‌మనిపించి రికార్డు నెలకొల్పింది. కేఎల్ రాహుల్(152 నాటౌట్) సెంచరీతో 265 పరుగుల సవాల్ విసిరిన ఢిల్లీకి షాకిస్తూ ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్(76), ప్రియాన్ష్ ఆర్య(43)లు ఆకాశమే హద్దుగా చెలరేగి విజయానికి బాటలు వేశారు. స్వల్ప వ్యవధిలోనే మూడు వికెట్లు పడినా.. శ్రేయాస్ అయ్యర్(71 నాటౌట్) మరోమారు కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. ఆరు వికెట్లతో విక్టరీ కొట్టని పంజాబ్ 13 పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది.






ఐపీఎల్-19లో పంబాజ్ కింగ్స్ ధాటికి రికార్డులు బద్దలైపోతున్నాయి. ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తున్న పంజాబ్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక లక్ష్యాన్ని కరిగించేసి రికార్డు పట్టేసింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్‌తో గెలుపుపై ధీమాతో ఉండగా.. మేము ఎంతైనా కొట్టేస్తామంటూ పంజాబ్ హిట్టర్లు జట్టుకు ఆరో విజయాన్ని కట్టబెట్టారు. రికార్డు ఛేదన కావడంతో తొలి నాలుగు ఓవర్లలో ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(43), ప్రభ్‌సిమ్రన్ సింగ్(76)లు ఇరగమరగ దంచేశారు. నబీ వేసిన తొలి ఓవర్లో చెరొక సిక్సర్ బాదిన .. ఆపై ముకేశ్ కుమార్ ఓవర్లో తలొక సిక్సర్‌తో ఢిల్లీకి హడలెత్తించారు. అక్షర్ పటేల్‌ను ఉతికేసిన ప్రియాన్స్ 4, 6, 6తో ఇవరై రన్స్ పిండుకున్నాడు. అయితే.. ఉతుకుడే మంత్రగా సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని అక్షర్ విడదీసి ఢిల్లీకి బ్రేకిచ్చాడు.

అనంతరం కుల్దీప్ యాదవ్(2-46) వరస ఓవర్లలో ప్రభ్‌సిమ్రన్, కూపర్ కొన్నొలీను ఔట్ చేసి పంజాబ్‌ను ఒత్తిడిలో పడేశాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(71 నాటౌట్), ఇంప్యాక్ట్ సబ్ నేహల్ వధేరా(17)లు.. బాధ్యత తీసుకున్నారు. విప్రజ్ నిగమ్ ఓవర్లో వధేరా ఔటైనా దూకుడు తగ్గించని అయ్యర్ కుల్దీప్ ఓవర్లో వరసగా రెండు సిక్సర్లు బాది ఈ సీజన్‌లో మూడో అర్ధ శతకం సాధించాడు. అంతే.. కొండంత లక్ష్యం చూస్తుండగానే మంచుముక్కలా కరిగిపోయింది. నట్టూ వేసిన 19వ ఓవర్లో శశాంక్ సింగ్(19 నాటౌట్) ఫోర్, అయ్యర్ సిక్సర్ బాదగా మరో ఓవర్ ఉండగానే ఆరు వికెట్లతో పంజాబ్ జయభేరి మోగించింది.

### రాహుల్ అజేయ శతకంతో..

సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్(152 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగి శతకంతో గర్జించాడు. అరుణ్ జైట్లీ స్టేడియంలో అభిమానులను బౌండరీల వర్షంలో మంచెత్తిన రాహుల్ పంజాబ్ కింగ్స్ బౌలర్లకు మూడు చెరువుల నీళ్లు తాగించాడు.

పటిష్టమైన పంజాబ్ బౌలింగ్ దళాన్ని తుత్తునియలు చేసిన రాహుల్.. రెండో వికెట్‌కు నితీశ్ రాణా(91)తో కలిసి 220 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఇన్నిగ్స్ ఆఖరి ఓవర్లో బౌండరీ ఢిల్లీ భారీ స్కోరందించాడు.

## ఫుల్ ఫిట్‌నెస్ కోసం కఠోర శ్రమ..



**ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఆడతాడు!**

**న్యూఢిల్లీ:** ముంబయి ఇండియన్స్ అభిమానులకు గుడ్‌న్యూస్. చివరిసారిగా ఏప్రిల్ 12న ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన రోహిత్ శర్మ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నాడు. ఏప్రిల్ 29న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న మ్యాచ్‌లో రోహిత్ ఆడతాడని ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి. అందుకోసం రోహిత్ తీవ్రంగా శ్రమిస్తున్నాడు. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచులకు రోహిత్ బెంచ్ పైనే ఉన్నాడు. సీఎస్‌కేతో ఆడతాడని అంతా భావించినా.. మేనేజ్‌మెంట్ మాత్రం రిస్క్ తీసుకోలేదు. మరో నాలుగు రోజుల సమయం ఉండటంతో అప్పటికి ఫుల్ ఫిట్‌నెస్ సాధిస్తాడని ముంబయి ఇండియన్స్ పేర్కొంది. సీనియర్ క్రికెటర్ రోహిత్ శర్మ ఐపీఎల్ 2026 సీజన్‌ను మెరుగ్గానే ప్రారంభించాడు. నాలుగు మ్యాచుల్లో 165 స్ట్రైక్‌రేట్‌తో 137 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ కూడా ఉంది. కానీ, గాయం కారణంగా బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది. మరోవైపు ఓపెనింగ్‌కు వచ్చిన డికాక్ దూకుడుగా ఆడుతున్నా.. నాన్‌స్ట్రైకింగ్ నుంచి పెద్దగా సహకారం లభించడం లేదు. రోహిత్ ఉంటే ముంబయి ఇండియన్స్‌కు బెనిఫిట్ అవుతుందనేది అభిమానుల ఆకాంక్ష. ఇప్పటికి ఏడు మ్యాచుల్లో కేవలం రెండే విజయాలు సాధించిన ముంబయి పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. మిగతా ఏడు మ్యాచుల్లో కనీసం ఒక్కటి ఓడినా.. ప్లేఆఫ్స్ అవకాశాలు గల్లంతు అయినట్లే.

## ఆ స్కోరు చాలనుకున్నాం.. విరాట్ మైండ్‌సెట్ అదే: గుజరాత్ కోచ్



**న్యూఢిల్లీ:** ఏదైనా మ్యాచ్ ముగిసిన తర్వాత గెలిచినా.. ఓడినా ఆయా జట్లు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు పెట్టడం సహజం. పరాజయం చవిచూసిన జట్టు ఎందుకు అలా జరిగిందో వివరణ ఇస్తుంది. కానీ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమిని చవిచూసిన గుజరాత్ టైటాన్స్ ప్రధాన కోచ్‌కు మాత్రం కేవలం విరాట్ గురించి మాత్రమే ప్రశ్నలు ఎదురుకావడం గమనార్హం. ఎందుకంటే తొలి బంతికే విరాట్ ఇచ్చిన క్యాచ్‌ను జీటీ ఫీల్డర్ వాషింగ్టన్ సుందర్ వదిలేశాడు. దీంతో 81 పరుగులు చేసిన కోహ్లీ తన జట్టును గెలిపించాడు. ఆర్సీబీతో మ్యాచ్ అనంతరం గుజరాత్ అసిస్టెంట్ కోచ్ విజయ్ దహియా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అంతకుముందు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా విరాట్ క్యాచ్‌ను డ్రాప్ చేయడం వల్లే తమకు ఈ పరిస్థితి వచ్చిందన్నాడు.

"ఓడిన తర్వాత ప్రతిఒక్కరూ చెప్పే మాట స్కోరు బోర్డు మీద మరిన్ని పరుగులు ఉంచితే బాగుండేది. మేం గెలిచేవాళ్లం అని అంటారు. అయితే, ఆర్సీబీతో మ్యాచ్‌లో మా ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత ఈ టార్గెట్‌ను కాపాడుకోగలమని భావించాం. విరాట్ కోహ్లీని తొలి బంతికే ఔట్ చేసే అవకాశం వచ్చింది. కానీ, దానిని అందుకోలేకపోయాం. మా నుంచి మ్యాచ్‌ను లాగేశాడు. సుదీర్ఘ అనుభవం కలిగిన ప్లేయర్లు కేవలం తమ అనుభవంతోనే సర్వైవ్ అవుతారు. పరిస్థితులను ఎలా అలవాటు చేసుకోవాలో వారికి బాగా తెలుసు. అందుకు విరాట్ కోహ్లీ మంచి ఉదాహరణ. కుర్రాళ్ల నుంచి అనుభవజ్ఞుడైన క్రికెటర్ స్ఫూర్తి పొందాల్సిన అవసరం లేదు. వారికి వారే ఇన్‌స్పైర్ అవుతారు" అని దహియా వెల్లడించారు.

"సుదీర్ఘ కాలంగా విరాట్ కోహ్లీ తన దూకుడును కొనసాగించడానికి కారణం అతడి మైండ్‌సెట్. ఇప్పటికీ అదే ఎనర్జీతో ఉండటం అద్భుతం. ఆటపై అవగాహన, మంచి నైపుణ్యానికి తోడు ఉత్సాహం కలిసొస్తే ఎలా ఉ ఒటుందో విరాట్‌ను చూస్తే అర్థమవుతుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత కోహ్లీతో మాట్లాడా. అతడు చాలా నిరుత్సాహంతో 'భారీ ఇన్నింగ్స్‌ను సెంచరీగా మార్చలేకపోయా' అని బాధ పడ్డాడు. ఇన్నేళ్ల కెరీర్‌లో ఇలాంటివి ఎన్నో చేశావని బదులిచ్చా. దీనిని కూడా మరో కోణంలో చూడమని సలహా ఇచ్చా. తొలి బంతికే ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడి.. క్లిష్టమైన పిచ్‌పై విరాట్ చాలా సులువుగా పరుగులు రాబట్టేశాడు.

# ఇషాన్, అభిషేక్ విధ్వంసం...

**రాజస్థాన్‌పై సన్‌రైజర్స్ సంచలన విజయం**

**రాజస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్**

**వైభవ్ సూర్యవంశీ విధ్వంసక శతకంతో రాజస్థాన్ భారీ స్కోర్**

**భారీ లక్ష్య ఛేదనలో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ మెరుపు అర్ధశతకాలు**

**18.3 ఓవర్లలోనే 229 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన హైదరాబాద్**



**జైపూర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద పారించిన మరో ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ సంచలన విజయం సాధించింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం అందుకుంది. తొలుత రాజస్థాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (103) విధ్వంసక శతకంతో చెలరేగగా, రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం సన్‌రైజర్స్ బ్యాటర్లు ఇషాన్ కిషన్ (74), అభిషేక్ శర్మ (57) మెరుపు అర్ధశతకాలతో లక్ష్యాన్ని చిన్నదిగా మార్చేశారు. 229 పరుగుల భారీ లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు కేవలం 18.3 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

229 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ (6) వికెట్ కోల్పోయి షాక్ తగిలింది. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్, ఓపెనర్ అభిషేక్ శర్మతో కలిసి ఎదురుదాడికి దిగాడు. వీరిద్దరూ రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశారు. పవర్ ప్లే ఓవర్లను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. అభిషేక్ శర్మ 29 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 57 పరుగులు చేయగా, ఇషాన్ కిషన్ కేవలం 31 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 74 పరుగులు చేశాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు కేవలం 55 బంతుల్లోనే 132 పరుగులు జోడించి విజయానికి బలమైన పునాది వేసింది.

వీరిద్దరూ ఔటయ్యాక, హెన్రిచ్ క్లాసెన్ (29), నితీష్ కుమార్ రెడ్డి (18 బంతుల్లో 36) కీలక ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును విజయానికి చేరువ చేశారు. చివరి ఓవర్లలో ఒత్తిడి పెరిగినా, సలీల్ అరోరా (3 బంతుల్లో 8 నాటౌట్) ఒక సిక్సర్ కొట్టి మరో 9 బంతులు మిగిలి ఉండగానే జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ చెరో రెండు వికెట్లు తీశారు. వైభవ్ అద్భుత శతకం వృథాగా మిగిలింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్‌కు ఆరంభంలోనే యశస్వి జైస్వాల్ (10) రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 37 బంతుల్లోనే 5 ఫోర్లు, ఏకంగా 12 సిక్సర్లతో 103 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. అతనికి మరో ఎండ్‌లో ధ్రువ్ జురెల్ (35 బంతుల్లో 51) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 112 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

చివర్లో డొనోవన్ ఫెరీరా (16 బంతుల్లో 33) కూడా మెరుపులు మెరిపించడంతో రాజస్థాన్ భారీ స్కోరు నమోదు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్ పొదుపుగా బౌలింగ్ చేసి ఒక వికెట్ తీయగా, ఇషాన్ మలింగ రెండు వికెట్లు పడగొట్టాడు.

